# సాక్షి 24|7

ప్రకాశం

బుధవారం 30-8-2017


## ప్రకృతి సోయగం



ప్రకృతి కన్నా అందమైనది ప్రపంచంలో మరేదీ లేదంటే అతిశయోక్తి కాదు. ఎత్తయిన కొండలు.. వాటిని చుట్టు ముట్టిన నీరు.. నల్లని మబ్బులను చీల్చుకొస్తున్న సూర్యకిరణాలు.. నీటిపై పడి తళుకులీనుతూ అందం, అద్భుతం కలగలిసినట్టున్న ఈ దృశ్యం జిల్లాలోని కంభం చెరువు వద్ద కనువిందు చేసింది. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన ఈ చెరువు నిన్న మొన్నటి వరకు నీరు లేక వెలవెలబోయింది. ఇటీవలి వర్షాలకు జలకళ సంతరించుకొని ఆహ్లాదం పంచుతోంది.

- సెంటర్ స్ప్రెడ్‌లో..

# మా దారి.. దొడ్డిదారి

- అక్రమ ప్రమోషన్లకు అడ్డాగా ఐసీడీఎస్
- తొలి విడతలో ఆరుగురిపై రివర్షన్ వేటు
- మలి విడతలో మరికొందరిపై వేటు
- మల్లగుల్లాలు పడుతున్న అధికారులు, సిబ్బంది

ఒంగోలు టౌన్ :

అక్రమ ప్రమోషన్లకు ఐసీడీఎస్ అడ్డాగా మారింది. ఈ శాఖలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అనేక మంది ఉద్యోగోన్నతులు పొందారు. ప్రకాశం, గుంటూరు, నెల్లూరు రీజనల్ పరిధిలో దొడ్డి దారిన పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు పొందినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో రీజనల్ పరిధిలో ప్రమోషన్లు పొందిన వారి గురించి రివ్యూ చేసి సమగ్ర నివేదిక అందించాలని ఆ శాఖ ఉన్నతాధికారుల నుంచి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి ఇటీవల ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తొలి విడతగా చేపట్టిన విచారణలో మూడు జిల్లాల్లో ఆరుగురు అక్రమంగా ప్రమోషన్లు పొందినట్లు తేలారు.

### రికవరీకి ఆదేశాలు..

ప్రకాశం, నెల్లూరు, గుంటూరుల్లో జిల్లాకు ఇద్దరి చొప్పున అక్రమ ప్రమోషన్లు పొందినట్లు తేలడంతో వారిని వెంటనే అటెండర్లుగా రివర్షన్ చేయాలని మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్లకు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. ఆ ఆరుగురికి రివర్షన్‌తోపాటు ఉద్యోగోన్నతి కాలంలో పొందిన జీతాలతోపాటు అన్నిరకాల బెనిఫిట్స్ రికవరీ చేయాలని నిర్ణయించారు. తొలి విడతలో రివర్షన్ వేటు పడిన వారిలో ముగ్గురు ఇప్పటికే ఉద్యోగ విరమణ చేయగా, మరో

- మిగతా 2లో ▶

# ఈదరకు దారేది?

- డీసీసీబీ చైర్మన్ పదవికి మోహన్ రాజీనామా
- ఆయన బాటలో మరి కొందరు డైరెక్టర్లు
- స్పందించని అధికార పార్టీ
- తొందరపాటు చర్య అంటున్న టీడీపీ ఎమ్మెల్యేలు
- ఐదురోజులుగా తేలని పంచాయితీ

2లో



ఈదర మోహన్ (ఫైల్)

## సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు తెలియజేయాలి

**ఒంగోలు టూటౌన్ :** ఖరీఫ్ పంటల్లో సస్యరక్షణ, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేయాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త జి.రమేష్ ఎంపీవోలకు సూచించారు. స్థానిక టీటీడీసీ సమావేశం హాలులో ఒంగోలు వ్యవసాయ డివిజన్ ఎంపీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పత్తి, కంది, మినుము వంటి పంటలు కీలకదశలో ఉన్నాయని తెలిపారు. ఆలస్యంగా సాగయిన పంటల్లో సస్యరక్షణ, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మినుము సాగులో పల్లాకు తెగులును తట్టుకునే టీబీజీ–104 రకం విత్తనాన్ని నాటుకోవాలని తెలియజేయాలని సూచించారు. మిరప నారులో రసం పీల్చే పురుగుల నివారణకు రైతులు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఒంగోలు వ్యవసాయ డివిజన్ ఏడీఏ వి.సుభాషిణి మాట్లాడుతూ రైతులకు ఎంపీఈవోలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్రం ఏవో సమర్‌నాథ్, ఎంపీవోలు పాల్గొన్నారు.

# ఈదరకు దారేది?

సాక్షి ప్రతినిధి, ఒంగోలు :

డీసీసీబీ చైర్మన్ ఈదర మోహన్‌ను అధికార పార్టీ ఒంటరిని చేసి పక్కకు నెడుతోందా..? ఇన్నాళ్లు వాడుకొని వదిలేసేందుకు సిద్ధమైందా..? ఈదర తన పదవికి రాజీనామా చేసి ఐదు రోజులౌతున్నా..పట్టించు కోకపోవడానికి ఇదే కారణమా..? పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లతో ఈదరకు విభేదాల వల్లే అధికార పార్టీ నేతలు ఆయనను పక్కన పెడుతున్నారా..? ఈ ప్రశ్నలకు పరిశీలకుల నుంచి అవుననే సమాధానం వస్తోంది.

సహకారశాఖ కమిషనర్, డీసీసీబీ పాలకవర్గం మధ్య గొడవల నేపథ్యంలో పీడీసీసీబీ చైర్మన్ ఈదర మోహన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయనకు మద్దతుగా మెజార్టీ డైరక్టర్లు సైతం పదవులకు రాజీనామా సమర్పించారు. మురళీ వేధింపులు తాళలేకే రాజీనామాలు సమర్పించినట్లు ఈదర వాపోతున్నారు. వాస్తవానికి రాజీనామా లేఖలను సహకార శాఖ కమిషనర్ కు పంపాల్సి ఉన్నా అందుకు విరుద్ధంగా చైర్మన్, డైరక్టర్లు సహకారశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి రాజీనామా లేఖలు పంపారు. కమీషనర్ మురళీతో విభేదాల నేపథ్యంలో ఆయనపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్న ఈదర కమిషనర్ వ్యవహారాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకే రాజీనామా లేఖలు ఆయనకు నేరుగా పంపినట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాజీనామా పంపిన మరుక్షణమే మంత్రి స్పందించాలి. మొత్తం వ్యవహారాన్ని ఆరాతీసి చైర్మన్‌తో చర్చించాలి. వాస్తవాలు విచారించి కమిషనర్‌తో మాట్లాడాలి. ఆయన వాదన విని సమస్యకు పరిష్కారం చూపాలి. ఇదే జరుగుతుందని చైర్మన్, పాలకవర్గం ఆశించింది. కానీ, రాజీనామా లేఖలు పంపి ఐదు రోజులు దాటుతున్నా మంత్రి ఆదినారాయణరెడ్డి నుంచి ఎటువంటి స్పందన లేదని తెలుస్తోంది. దీంతో ఈదర మోహన్ మనస్తాపానికి గురయ్యారని సమాచారం. ఆయన ఇప్పటికీ అధికార పార్టీ మద్దతుదారునిగానే ఉన్నారు. కొందరు అధికారపార్టీ ఎమ్మెల్యేలు సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి..

వాస్తవానికి తన రాజీనామా వార్తలు పత్రికల్లో వచ్చిన మరుక్షణమే జిల్లా టీడీపీ స్పందిస్తుందని, ముఖ్యమంత్రి సైతం జోక్యం చేసుకుంటారని చైర్మన్‌తోపాటు పాలకవర్గం భావించింది. అదే జరిగితే వేగంగా సమస్య పరిష్కారం అతుందనుకున్నారు. కానీ, ఈ వ్యవహారంలో అధికార పార్టీ ఏ మాత్రం జోక్యం చేసుకోక పోవడం గమనార్హం. పైగా ఈదర తమ వాడు కాదన్నట్లుగా వారు అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నా రు. ఇది ఈదరను తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలుస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యేతో ఈదరకు విబేధాలు ఉన్నాయన్న ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలోనే జిల్లా మంత్రితోపాటు మిగిలిన ఎమ్మెల్యేలు సైతం ఈదరకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి ఆదినారాయణరెడ్డి ఈదర రాజీనామా వ్యవహారం ఇప్పటికే దామచర్లతో చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కూడా మంత్రి స్పంచించక పోవడం చర్చ నీయాంశంగా మారింది. సమస్య ఉంటే ముందే అందరికీ చెప్పి పరిష్కరించుకోవాలి కానీ, ఏకపక్షంగా రాజీనామాలు ఎలా చేస్తారని పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఈ దరను నిలదీసినట్లు తెలుస్తోంది. పైగా ఐఏఎస్‌లతో గొడవలు మంచిది కాదని ఇది పార్టీకి నష్టం చేస్తుందని ఓ ఎమ్మెల్యే పేర్కొనడం గమనార్హం. మొత్తం వ్యవహారం చూస్తే ఈదరను ఉద్దేశ పూర్వకంగానే దూరం పెట్టారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాగుతోంది. ఈ పరిస్థితి లో ఈదర ఏం చేయనున్నారనేది వేచి చూడాలి!

# ఉత్తర్వులు పొడిగింపు

- కృష్ణంరాజు చెరువు సంరక్షణపై ఉమ్మడి హైకోర్టు నిర్ణయం
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- విచారణ సెప్టెంబర్ 12కి వాయిదా

సాక్షి, హైదరాబాద్ :

పర్చూరు మండలం దేవరపల్లిలోని కృష్ణంరాజు చెరువు (పెద్ద చెరువు) ఆక్రమణలకు గురి కాకుండా తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉమ్మడి హైకోర్టు మంగళవారం మరో నాలుగు వారాలకు పొడిగించింది. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో వారంలోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 12కి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. దేవరపల్లి గ్రామంలో 39.37 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు భూములను ఆక్రమించుకుని పలువురు సాగు చేసుకుంటున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని, ఈ చెరువు పరిరక్షణకు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ స్థానిక ఎంపీటీసీ గండు సుబ్బారావు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై మంగళవారం ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది కొర్రపాటి సుబ్బారావు స్పందిస్తూ, ఇటీవలే చెరువు కట్టను బలోపేతం చేశారని, ఆక్రమణదారులు మళ్లీ దానిని చదును చేశారని తెలిపారు. ఆ భూముల్లో తిరిగి సాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు చెరువును పరిరక్షించేందుకు ఆ భూముల్లోకి ఎవరినీ వెళ్లకుండా పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఫొటోలను ధర్మాసనం ముందుంచారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, చెరువు పరిరక్షణ నిమిత్తం గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను మరో నాలుగు వారాల పాటు పొడిగించింది. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను సెప్టెంబర్ 12కి వాయిదా వేసింది.



దేవరపల్లిలోని కృష్ణంరాజు చెరువు భూముల్లో తవ్వకాలు (ఫైల్)

# జనం గొంతెండక ముందే నీళ్లివ్వండి

- జిల్లాకు 4 టీఎంసీల నీటి కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- వెలిగొండ పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు
- ఒంగోలు నవరత్నాల సభను విజయవంతం చేయండి
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి



సాక్షి,ప్రతినిధి, ఒంగోలు :

ఒంగోలు నగరం తోపాటు జిల్లా వాసుల గొంతులెండక ముందే జిల్లాకు కృష్ణా జలాలు విడుదల చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి సమస్య తీవ్రస్థాయికి చేరినందున నీటికోసం తక్షణం రాష్ట్రప్రభుత్వం కేంద్రం ఒత్తిడి తీసుకు రావాలన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండినా.. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలు నీరు దిగువకు వదలక పోవడం దారుణమన్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పరిస్థితి చేయి దాటక ముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని బాలినేని సూచించారు. వారం రోజుల కొకసారి నీరంటే నగరవాసులు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును చంద్రబాబు సర్కారు సకాలంలో పూర్తి చేసివుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. వెలిగొండతో సగం జిల్లా సస్యశ్యామలమై ఉండేదన్నారు. జిల్లా వాసుల సాగు, తాగునీటి కష్టాలు తీరేవన్నారు. ఖరీఫ్ నేపద్యంలో జిల్లా రైతాంగానికి ముఖ్యంగా కౌలు రైతులకు తక్షణం బ్యాంకులు రుణాలు ఇవ్వాలని బాలినేని డిమాండ్ చేశారు. ఈ ఏడాదైనా ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమై రైతులు నకిలీ విత్తనాల తో మోసపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వెలిగొండ పునరావాసంలో నిబంధనల మేరకు బాధితులందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారున.

**నవరత్నాల సభకు తరలిరండి:**

ఈ నెల 31 గురువారం ఒంగోలులోని సీతారామా పంక్షన్‌హాలు (మినీ స్టేడియం ఎదురు)లో జరిగే ఒంగోలు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాలు సభను విజయవంతం చేయాలని బాలినేని పిలుపునిచ్చారు. ఈ సభకు పార్టీ ముఖ్యనేతలతో పాటు అన్ని పోలింగ్‌బూతు కమిటీల సభ్యులు, పార్టీ కన్వీనర్లు, మండలాల మాజీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

▶మొదటి పేజీ తరువాయి

# మా దారి.. దొడ్డిదారి

ముగ్గురు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారి పెన్షన్ నుంచి రికవరీ చేయనుండగా, సర్వీసులో ఉన్నవారి వేతనాల నుంచి రికవరీ చేయనున్నారు.

క్లాస్–4 కేటగిరిలోని అటెండర్లు, స్వీపర్లు, వాచ్‌మెన్లు, డ్రైవర్ల నుంచి ప్రమోషన్ పొందిన వారిని రివ్యూ చేయాలని ఆదేశాలు రావడంతో ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.పై స్థాయిలో తమకు పరిచయాలు ఉన్న అధికారులను, సిబ్బందిని సంప్రదిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

**ఆడిట్‌తో వెలుగులోకి..**

రీజనల్ పరిధిలోని మూడు జిల్లాల్లోని ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాల్లో 1995లో ప్రత్యేక బృందం ఆడిట్ నిర్వహించింది. ఆ సమయంలో ఉద్యోగుల సర్వీసు వివరాలను ఆరా తీయగా ఈ అక్రమ ప్రమోషన్ల విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ బయటకు రానీయకుండా తొక్కిపెట్టినట్లు తెలిసింది.

**'కండిషన్' తప్పారు**

కింది స్థాయి నుంచి పదోన్నతులు పొందిన వారికి కొన్ని కండిషన్లు పెట్టడం ఆనవాయితీ. క్లాస్–4 ఉద్యోగాల నుంచి టైపిస్టులుగా, జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందే వారికి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఉదాహరణకు టైపిస్టు పోస్టులకు ఎంపికైనవారికి టైపింగ్ అర్హత లేకుంటే రెండేళ్లలో తెలుగు, ఇంగ్లిష్ హయర్ పరీక్షల్లో పాస్ కావాలి. లేకుంటే మరో ఏడాది గ్రేస్ పీరియడ్ కింద ఇస్తుంటారు. అంటే మూడేళ్లలో తప్పని సరిగా రెండు హయ్యర్స్ పాస్ కావలసి ఉంటుంది. ఐసీడీఎస్ శాఖలో ప్రమోషన్ల విషయంలో మాత్రం ఆ కండిషన్ తప్పారు. తొలి విడతలో ఆరుగురిపై రివర్షన్ వేటు పడింది. మిగిలిన వారిని రివ్యూ చేయాలని ఆదేశాలు రావడంతో టైపిస్టులతోపాటు ఇతర పోస్టులకు కింది స్థాయి నుంచి వచ్చిన వారిలో వణుకు మొదలైంది. తాజా రివ్యూ తర్వాత అక్రమ ప్రమోషన్ల జాబితాలో ఇంకెందరు చేరతారో అన్నది ఇప్పుడు రీజనల్ పరిధిలోని ప్రాజెక్టుల్లో చర్చనీయాంశమైంది.

**తప్పని భంగపాటు..**

మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ పరిధిలోని నెల్లూరు ప్రాజెక్టులో ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎన్.గిరిధర్‌కు ఎందుకు నిన్ను రివర్షన్ చేయరాదంటూ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన షోకాజు నోటీసు వచ్చింది. ఆయన దానికి సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌కు వెళ్లగా అక్కడ చుక్కెదురైంది. గిరిధర్ అంతటితో ఆగకుండా హైకోర్టును ఆశ్రయిస్తే అక్కడ కూడా షోకాజు నోటీసును సమర్థిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో భంగపాటు తప్పలేదు.

# ఈసారైనా డ్రాపౌట్స్ లెక్క తేలేనా..!

- విద్యార్థి గణన పేరుతో డ్రాపౌట్స్‌పై సర్వే చేస్తున్న విద్యాశాఖ
- జిల్లాలో 73,222 మంది డ్రాపౌట్స్ పిల్లలున్నట్లు లెక్కలు
- ఇప్పటి వరకు నమోదైన వారి సంఖ్య 36,170
- నమోదుకాని విద్యార్థులు 37,052
- ఈ నెల 31 వరకు సర్వే గడువు పొడిగించిన ప్రభుత్వం
- సాంకేతిక సమస్యలు, అసమగ్ర సమాచారంతో గందరగోళం



**కందుకూరు :** పాఠశాలకు దూరంగా ఉన్న బడి ఈడు పిల్లల లెక్క తేల్చేందుకు ప్రభుత్వం చేపట్టిన విద్యార్థి గణన సర్వే అస్తవ్యస్తంగా సాగుతోంది. పాఠశాల డ్రాపౌట్స్‌కు సంబంధించి అరకొర సమాచారం, సాంకేతిక సమస్యలు, తదితర కారణాలతో సర్వే అసమగ్రంగా జరుగుతోంది. దీంతో జిల్లాలో వాస్తవ డ్రాపౌట్స్ ఎంత మంది అనే లెక్క తేలే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే మూడుసార్లు సర్వే గడువును పొడిగించినా డ్రాపౌట్స్ లెక్క తేలలేదు. దీంతో విద్యార్థి గణన సర్వే గడువును మరోసారి ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. అయితే సరైన మార్గదర్శకాలు ఇవ్వకుండా, క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోకుండా ఎన్నిసార్లు సర్వేగడువు పొడిగించినా ఏం ప్రయోజనం అంటూ సర్వే సిబ్బంది వాపోతున్నారు.

గతేడాది నిర్వహించిన ప్రజాసాధికార సర్వే ద్వారా జిల్లాలోని పాఠశాల డ్రాపౌట్స్ పిల్లలను ప్రభుత్వం గుర్తించింది. ప్రజా సాధికార సర్వే ప్రకారం జిల్లాలో మొత్తం 73,222 మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నట్లు లెక్క తేల్చారు. వీరంతా 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలుగా గుర్తించారు. అయితే, వీరిలో వాస్తవంగా పాఠశాలకు ఎంత మంది దూరంగా ఉన్నారు, పాఠశాలకు వెళ్తున్న వారు ఎందరు..? అనే వివరాలు సేకరించేందుకు విద్యార్థి గణన పేరుతో ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఈ సర్వే బాధ్యతలను జిల్లాలోని సీఆర్‌పీ, ఐఆర్‌టీలకు అప్పగించింది. ఆ మేరకు గత నెల 24వ తేదీ నుంచి జిల్లాలో విద్యార్థి గణన సర్వేను ప్రారంభించి ఆగస్టు 20వ తేదీలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, ఈ నెల 20వ తేదీ నాటికి 73,222 మంది డ్రాపౌట్స్‌లో కేవలం 36,170 మంది విద్యార్థులను మాత్రమే గుర్తించారు. అంటే సర్వే ఫలితం 51.2 శాతం మాత్రమే వచ్చింది. ఇంకా పాఠశాలకు దూరంగా ఉన్న 37,052 మంది పిల్లల ఏం చేస్తున్నారనేది తేలలేదు. దీంతో సర్వే గడువును మరోసారి ఈ నెల 31వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**సర్వే సాగుతోంది ఇలా...**

జిల్లాలో మొత్తం 73,222 మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం.. వారి సమాచారాన్ని సీఆర్‌పీలు, ఐఈఆర్‌టీలకు అందించింది. ప్రభుత్వం ఇచ్చిన వివరాల ఆధారంగా సర్వే చేయాల్సి ఉంది. అయితే, ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థి సమాచారానికి సంబంధించి కేవలం మండలం, గ్రామాల వారీగా విద్యార్థి పేరు, ఆధార్‌కార్డు నంబర్ మాత్రమే ఉంది. తల్లిదండ్రుల వివరాలుగానీ, ఇంటి అడ్రస్‌లుగానీ లేక పోవడంతో సీఆర్‌పీలే విద్యార్థి అడ్రస్ కనుక్కొని వివరాలు సేకరించాలి. సేకరించిన వివరాలను ఏపీజీఈఆర్ యాప్‌లో నమోదు చేయాలి. ఒకవేళ విద్యార్థి ప్రస్తుతం పాఠశాలలో చదువుతుంటే సంబంధిత పాఠశాల, విద్యార్థి వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. దీంతో సర్వే పూర్తవుతుంది. అయితే, ఇక్కడే పలు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి.

**అస్తవ్యస్తంగా సాగుతున్న సర్వే...**

విద్యార్థి గణన సర్వేకు క్షేత్రస్థాయిలో పలు సాంకేతిక సమస్యలు ఎదురవుతుండటంతో సర్వే అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధానంగా ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థి వివరాలు అసమగ్రంగా ఉండగా, ఏపీజీఈఆర్ యాప్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు విద్యార్థి వివరాలు సేకరించిన తర్వాత ఏ పాఠశాలలో చదువుతుంటే ఆ పాఠశాల డైస్ కోడ్‌ను యాప్‌లో ఎంటర్ చేయాలి. అయితే, పాఠశాల విద్య పూర్తయిన విద్యార్థి ప్రస్తుతం ఏదైనా ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతుంటే ఆ కాలేజీకి సంబంధించి ఎలాంటి డైస్ కోడ్ యాప్‌లో లేదు. ప్రధానంగా పదో తరగతి తర్వాత పాలిటెక్నిక్ కోర్సును ఆ విద్యార్థి ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతుంటే ఆ కాలేజీకి డైస్ కోడ్ లేదు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంటే నమోదు చేసే వీలే లేకుండా పోయింది. కారణం ఏపీజీఈఆర్ యాప్‌లో 1 నుంచి 10వ తరగతి వరకు మాత్రమే చూపిస్తోంది. అలాగే ప్రైవేట్ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వద్ద నుంచి విద్య ప్రారంభమవుతుంది. కానీ, యాప్‌లో మాత్రం 1వ తరగతి నుంచే నమోదు చేయాలి. ఈ విద్యార్థుల వివరాలను ఎలా నమోదు చేయాలని సర్వే సిబ్బంది వాపోతున్నారు. ఇక మైగ్రేషన్ సమస్య తీవ్రంగా ఉంది. ప్రజా సాధికార సర్వే ప్రకారం కొందరు తల్లిదండ్రులు, విద్యార్థుల వివరాలను స్థానికంగా నమోదు చేసుకున్నారు. కానీ, గ్రామాల్లో కొంత మంది తల్లిదండ్రులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్లారు. ఆ పిల్లల వివరాలు ఎలా సేకరించాలనేది అర్థంకాని ప్రశ్నగా మారింది. ఉదాహరణకు కందుకూరు మండలంలోని విక్కిరాలపేట గ్రామంలో 28 మంది పిల్లల వివరాలిస్తే వారిలో 26 మంది ప్రస్తుతం ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. వీరి పరిస్థితి ఏంటనేది అర్థం కావడం లేదు. ఇలా పలు సాంకేతిక సమస్యలతో సర్వే అస్తవ్యస్తంగా సాగుతోంది. ఈ సమస్యలు పరిష్కరించకుండా సర్వే లెక్క ఎలా తేలుతుందని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.

**సీఆర్‌పీలు, ఐఈఆర్‌టీలకు ఇక్కట్లు...**

ఈ సర్వే సీఆర్‌పీ, ఐఈఆర్‌టీలకు తలకు మించిన భారంగా మారింది. అసమగ్ర సమాచారం చేతిలో పెట్టి తక్కువ సమయంలో సర్వే పూర్తి చేయాలని చెప్పడం ఒకటైతే.. సర్వే ఖర్చులు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారు. సర్వే సక్రమంగా చేయలేదంటూ షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే 16 మంది సీఆర్‌పీలకు నోటీసులు జారీ చేశారు. క్షేత్రస్థాయి సమస్యలు పట్టించుకోకుండా సర్వే ఎలా పూర్తి చేస్తామని ప్రశ్నిస్తున్నారు. ఈ సర్వేతో పాటు విద్యా సంవత్సరం ప్రారంభంలో చేయాల్సిన విద్యార్థుల ఆధార్ నంబర్‌లు, బదిలీ అయిన ఉపాధ్యాయుల వివరాల సేకరణ వంటి వాటితో సీఆర్‌పీలు పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. దీంతో ఈసారి కూడా డ్రాపౌట్స్ లెక్క తేలేనా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రిక్షా కార్మికుడికి షాక్




లింగయ్య సర్వీస్ నంబర్‌పై చూపిస్తున్న రూ.14,150 విద్యుత్ బిల్లు

- ఇంటికి రూ.14 వేల విద్యుత్ బిల్లు.!
- లబోదిబోమంటున్న బాధితుడు



విద్యుత్ కార్యాలయం వద్ద దిగాలుగా ఉన్న బాధితుడు లింగయ్య

**సింగరాయకొండ :** రిక్షా కార్మికుడి ఇంటికి 14 వేల రూపాయల విద్యుత్ బిల్లు రావడంతో లబోదిబోమంటున్నాడు. ఆ వివరాల్లోకెళ్తే... సింగరాయకొండలోని సుందర్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్న రిక్షా కార్మికుడు సీహెచ్ లింగయ్య ఇంట్లో ఒక లైటు, ఫ్యాను మాత్రమే ఉన్నాయి. అతనికి ప్రతి నెలా 74 రూపాయల విద్యుత్ బిల్లు వస్తుంది. ఇటీవల విద్యుత్ సిబ్బంది అతని ఇంటికి కొత్త మీటర్ బిగించారు. దీంతో బిల్లు అందలేదు. స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి అడగగా, సర్వీస్ నంబర్ చెప్పి బిల్లు కట్టాలని సూచించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బిల్లులు చెల్లించే కౌంటర్ వద్దకు వెళ్లి సర్వీస్ నంబర్ చెప్పగా, 14,150 రూపాయల బిల్లు చూపించింది. దీంతో లింగయ్య షాక్‌కు గురయ్యాడు. దీనిపై ఏం చేయాలో కూడా తనకు అర్థం కావడం లేదని, అధికారులు స్పందించి తన సమస్య పరిష్కరించాలని లింగయ్య విజ్ఞప్తి చేస్తున్నాడు. కాగా, పాకల పల్లెపాలెం ప్రాథమిక పాఠశాలకు కూడా నెలకు రూ.300 వచ్చే విద్యుత్ బిల్లు రూ.2 వేలు వచ్చింది. దీంతో ఆరు నెలల పాటు బిల్లు చెల్లించకపోవడంతో చివరికి రూ.12 వేల బకాయి మిగిలింది. అయినా చెల్లించకపోవడంతో విద్యుత్ సిబ్బంది కనెక్షన్ కట్ చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా జరుగుతోందని, ఇప్పటికైనా బిల్లుల జారీలో పొరపాట్లు జరగకుండా వారు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# రైతాంగ సమస్యలపై సమరభేరి

రైతు కూలీ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు టాన్యా, వెంకటేశ్వర్లు వెల్లడి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు టాన్యా, పక్కన ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి

**ఒంగోలు టౌన్ :**

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరభేరి సాగించనున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు పీ టాన్యా, ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని అడ్డుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా 150 సంఘాలు, మేధావులు, ప్రజాస్వామికవాదులతో కలిసి సెప్టెంబర్ 17వ తేదీ విజయవాడలో రైతు సమరభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు సంబంధించిన తీర్మానాలను మంగళవారం వారు పత్రికలకు విడుదల చేశారు. బ్రాహ్మణీయ భావజాలాన్ని సుస్థిరం చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న కుల వివక్ష, దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని తీర్మానించినట్లు చెప్పారు. ఆ మేరకు సెప్టెంబర్ 24 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కులం – ఆచరణాత్మక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని విమర్శించారు. పేదల ఇళ్ల స్థలాల సమస్యపై అక్టోబర్ 8 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు, సదస్సులు, ధర్నాలు నిర్వహించనున్నట్లు వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలి రూ.300కు పెంచాలన్నారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు భవన నిర్మాణ కార్మికుల నిధులు తరలించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. కిడ్నీ బాధితుల కోసం ప్రత్యకంగా నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలన్నారు. ప్రతి కిడ్నీ బాధితుడికి నెలకు మూడు వేల రూపాయల చొప్పున పింఛన్ ఇవ్వాలన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోరు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీలో హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించి ఆదివాసీలకు ఉచిత వైద్యసహాయం అందించాలన్నారు. రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

**హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్**

**ఒంగోలు సెంట్రల్ :** వచ్చే నెల 9వ తేదీ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్ జిల్లా జడ్జిలకు సూచించారు. హైదరాబాద్‌లోని ఉమ్మడి హైకోర్టు నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌పై జిల్లా జడ్జిలకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎంజీ ప్రియదర్శిని, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజా వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# 31న గిద్దలూరులో జిల్లా ఎస్పీ గ్రీవెన్స్

**ఒంగోలు క్రైం :** గిద్దలూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఎస్పీ బి.సత్య ఏసుబాబు గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తారని ఎస్పీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఆ మేరకు మంగళవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు. గిద్దలూరు, పరిసర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకోవచ్చని వివరించారు.

## భవిష్యం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

**వృషభం:** పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



**మిథునం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

**కర్కాటకం:** ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

**సింహం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

**కన్య:** అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**తుల:** కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

**ధనుస్సు:** ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

**కుంభం:** చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

**మీనం:** రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

## రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(ఒంగోలు నుంచి తెనాలి వైపునకు - డౌన్‌లైన్)

| రైలు నం. | రైలు పేరు | నుంచి | వరకు | రైలు బయలుదేరే సమయం |
|---|---|---|---|---|
| 17487 | తిరుమల | తిరుపతి | విశాఖపట్నం(రోజూ) | 00.53 |
| 12829 | | చెన్నై | భువనేశ్వర్(శని) | 01.28 |
| 12852 | | చెన్నై | భిలాస్‌పూర్ (మంగళ) | 01.28 |
| 22870 | | చెన్నై | విశాఖపట్నం (బుధ) | 01.28 |
| 22631 | | చెన్నై | బికనీర్ ఏసీ (శుక్ర) | 01.28 |
| 12664 | తిరుచ్చి | తిరుచునాపల్లి | హౌరా (బుధ,శని) | 03.10 |
| 12666 | | కన్యాకుమారి | హౌరా (ఆది) | 03.10 |
| 15629 | | చెన్నై ఎగ్మూర్ | గౌహతి (మంగళ) | 03.10 |
| 15929 | | చెన్నై ఎగ్మూర్ | దిబ్రూగర్ టౌన్ (శుక్ర) | 03.10 |
| 12897 | | పాండిచ్చేరి | భువనేశ్వర్ (గురు) | 03.10 |
| 22646 | అహల్యానగరి | తిరువనంతపురం | ఇండోర్ (ఆది) | 03.30 |
| 22648 | | తిరువనంతపురం | కోర్బా (మంగళ,శుక్ర) | 03.30 |
| 12522 | | ఎర్నాకుళం | బరోని (శని) | 03.30 |
| 12512 | రప్తీసాగర్ | తిరువనంతపురం | గోరఖ్‌పూర్ (సోమ,బుధ,గురు) | 03.30 |
| 12840 | మెయిల్ | చెన్నై | హౌరా (రోజూ) | 03.45 |
| 13352 | బొకారో | అలెప్పీ | ధన్‌బాద్/టాటా (రోజూ) | 04.27 |
| 17229 | శబరి | కొచ్చివేలి | హైదరాబాద్ (రోజూ) | 04.40 |
| 12864 | యశ్వంత్‌పూర్ | యశ్వంత్‌పూర్ | హౌరా (రోజూ) | 06.53 |
| 12611 | గరీభ్‌రథ్ | చెన్నై | నిజాముద్దీన్ (శని) | 09.50 |
| 17405 | కృష్ణా | తిరుపతి | ఆదిలాబాద్ (రోజూ) | 09.58 |
| 16031 | అండమాన్ | చెన్నై | జమ్మూతావి (బుధ,గురు,ఆది) | 10.26 |
| 16093 | లక్నో | చెన్నై | లక్నో (మంగళ,శని) | 10.26 |
| 22643 | | ఎర్నాకుళం | పాట్నా (మంగళ,బుధ) | 10.50 |
| 12515 | | తిరువనంతపురం | గౌహతి (సోమ) | 10.50 |
| 12509 | | బెంగళూరు | గౌహతి (గురు,శుక్ర,శని) | 10.50 |
| 12077 | జనశతాబ్ది (వయా గుంటూరు) | చెన్నై | విజయవాడ (మంగళ మినహా) | 11.45 |
| 12643 | మిలీనియం | తిరువనంతపురం | నిజాముద్దీన్ (బుధ) | 11.36 |
| 12645 | | ఎర్నాకుళం | నిజాముద్దీన్ (ఆది) | 11.36 |
| 12390 | | చెన్నై ఎగ్మూర్ | గయ (మంగళ) | 12.01 |
| 22808 | | చెన్నై | సత్రాగచ్చి(గురు,ఆది) | 12.01 |
| 12842 | కోరమాండల్ | చెన్నై | హౌరా (రోజూ) | 12.55 |
| 16787 | హిమసాగర్ | కన్యాకుమారి | జమ్మూతావి (శని) | 13.33 |
| 16687 | నవయుగ | మంగళూర్ | జమ్మూతావి (మంగళ) | 13.33 |
| 12659 | గురుదేవ్ | నాగర్‌కోయిల్ | షాలీమార్ (సోమ) | 13.33 |
| 12656 | నవజీవన్ | చెన్నై | అహ్మదాబాద్ (రోజూ) | 13.57 |
| 22641 | | తిరువనంతపురం | షాలీమార్(శుక్ర,ఆది) | 14.21 |
| 12507 | | ఎర్నాకుళం | గౌహతి(బుధ) | 14.21 |
| 15901 | | యశ్వంత్‌పూర్ | దిబ్రూగర్‌టౌన్(మంగళ) | 14.21 |
| 22611 | | చెన్నై | న్యూజల్పాయ్‌గురి(బుధ) | 15.05 |
| 17480 | | తిరుపతి | పూరీ(ఆది,గురు మినహా) | 15.22 |
| 17482 | | తిరుపతి | భిలాస్‌పూర్(ఆది,గురు) | 15.22 |
| 22880 | | తిరుపతి | భువనేశ్వర్(సోమ) | 16.45 |
| 22872 | | తిరుపతి | భువనేశ్వర్(ఆది) | 16.45 |
| 18568 | | కొల్లం | విశాఖపట్నం(ఆది) | 16.45 |
| 16359 | | ఎర్నాకుళం | పాట్నా(ఆది) | 17.45 |
| 15119 | | రామేశ్వరం | వారణాశి(గురు) | 17.45 |
| 12712 | పినాకినీ | చెన్నై | విజయవాడ(రోజూ) | 18.31 |
| 22613 | హల్దియా | చెన్నై | హల్దియా(గురు) | 19.00 |
| 22852 | | మంగళూర్ | సత్రాగచ్(ఆది) | 19.00 |
| 12890 | | యశ్వంత్‌పూర్ | టాటానగర్(సోమ) | 19.00 |
| 12375 | | చెన్నై | అసన్‌సోల్(శని) | 19.00 |
| 12295 | సంఘమిత్ర | బెంగళూరు | పాట్నా(రోజూ) | 19.54 |
| 12709 | సింహపురి | గూడూరు | సికింద్రాబాద్(రోజూ) | 20.34 |
| 12578 | బాగ్‌మతి | బెంగళూరు | దర్భంగ(శని) | 20.37 |
| 12763 | పద్మావతి | తిరుపతి | సికింద్రాబాద్(రోజూ) | 20.50 |
| 15905 | | కన్యాకుమారి | దిబ్రూగర్‌టౌన్ (ఆది) | 21.05 |
| 12603 | | చెన్నై | హైదరాబాద్ | 21.27 |
| 17209 | శేషాద్రి | బెంగళూరు | కాకినాడ(రోజూ) | 21.59 |
| 12733 | నారాయణాద్రి | తిరుపతి | సికింద్రాబాద్ | 22.18 |
| 17643 | సర్కార్ | చెన్నై ఎగ్మూర్ | కాకినాడ(రోజూ) | 22.37 |
| 12753 | చార్మినార్ | చెన్నై | హైదరాబాద్(రోజూ) | 22.43 |
| 12615 | జీటీ | చెన్నై | న్యూఢిల్లీ(రోజూ) | 23.25 |
| 17401 | | తిరుపతి | నర్సాపూర్(రోజూ) | 23.37 |
| 12253 | | యశ్వంత్‌పూర్ | భాగల్పూర్(శని) | 23.53 |
| 16864 | | మన్నార్‌గుడి | భక్తి కోటి(మంగళ) | .......... |
| 22802 | | చెన్నై | విశాఖపట్నం(ఆది) | ........... |
| ప్యాసింజర్‌లు | | | | |
| 57241 | ప్యాసింజర్ | బిట్రగుంట | విజయవాడ(రోజూ) | 05.25 |
| 57257 | ప్యాసింజర్ | తిరుపతి | కాకినాడ(రోజూ) | 07.25 |
| 57277 | ప్యాసింజర్ | గూడూరు | విజయవాడ(రోజూ) | 09.10 |
| 67257 | ప్యాసింజర్ | ఒంగోలు | తెనాలి(రోజూ) | 12.35 |
| 67260 | ప్యాసింజర్ | ఒంగోలు | విజయవాడ(రోజూ) | 14.35 |
| 67279 | ప్యాసింజర్ | గూడూరు | ఒంగోలు(రోజూ) | 18.15 |
| 67297 | ప్యాసింజర్ | ఒంగోలు | విజయవాడ(రోజూ) | 18.35 |
| 57329 | ప్యాసింజర్ | తిరుపతి | గుంటూరు(రోజూ) | 20.19 |

## జిల్లా అధికారులు

| జిల్లా అధికారి పేరు | హోదా | మొబైల్ నంబర్ |
|---|---|---|
| వి.వినయచంద్ | జిల్లా కలెక్టర్ | 8886616001 |
| ఎస్.నాగలక్ష్మి | జిల్లా జాయింట్ కలెక్టర్ | 8886616002 |
| ఎన్.ప్రభాకర్‌రెడ్డి | జిల్లా రెవెన్యూ అధికారి | 8886616004 |
| టీ.వెంకటేశ్వర్లు | జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి | 8008301512 |
| బివి సాయి కుమారి | జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి | 7093009699 |
| మురళీకృష్ణ | జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు | 8886612901 |
| రవీంద్రనాథ్ ఠాగూర్ | జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు | 9989932874 |
| ఎన్.ఎస్.ఎస్.వి.ప్రసాద్ | జిల్లా పంచాయతీ అధికారి | 9949900123 |
| విజయ భాస్కర్ | జిల్లా విద్యాశాఖ అధికారి | 9849909108 |
| జోసెఫ్ | జిల్లా ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ | 9491088756 |
| సత్య ఏసుబాబు | జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ | 9440627100 |
| ఎబిటియస్ ఉదయరాణి | జిల్లా అదనపు ఎస్పీ | 9440627101 |
| కే.ఆదంసాహెబ్ | ఆర్టీసీ రీజనల్ మేనేజర్ | 9959225690 |
| డాక్టర్ జే.యాస్మిన్ | జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి | 8886604767 |
| వల్లీశ్వరి | రిమ్స్ డైరెక్టర్ | 9849127912 |
| వీ.వీర్రాజు | నీటిపారుదలశాఖ సీఈ | 9440100486 |
| ఓ.శారద | ఎన్ఎస్‌పీ ఎస్ఈ | 9490757800 |
| మురళి | డీఆర్‌డీఏ పీడీ | 9866836669 |
| వెండిదండి శ్రీనివాసరెడ్డి | దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ | 9491000676 |

## బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



**మూవీస్ నౌ**
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




**హెచ్‌బీవో**
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్




**సోనీ పిక్స్**
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



**మా మూవీస్**
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



**జీ యాక్షన్**
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

## ప్రకాశం వాతావరణం

గరిష్టం : 33.7° | కనిష్టం : 24.3°



**నేడు :** జల్లులు పడవచ్చు. గాలులు వీయవచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



**రేపు :** ఒకటి రెండు చోట్ల వర్షం పడవచ్చు. స్వల్పంగా చలిగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.



**శుక్రవారం :** ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 34 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

## తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

| | |
|---|---|
| ఉచిత గదులు | – 3 ఖాళీ ఉన్నాయి |
| రూ.50 గదులు | – 7 ఖాళీ ఉన్నాయి |
| రూ.100 గదులు | – 25 ఖాళీ ఉన్నాయి |
| రూ.500 గదులు | – 10 ఖాళీ ఉన్నాయి |
| సేవలు | |
| సహస్రదీపాలంకరణ సేవ | – 250 ఖాళీ ఉన్నాయి |
| వసంతోత్సవం | – 200ఖాళీ ఉన్నాయి |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – 230 ఖాళీ ఉన్నాయి |

**బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం**

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908




## విజయమివ్వు.. వినాయకా..!

వినాయక ఉత్సవాల్లో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు విశేష అలంకరణలు చేస్తున్నారు. సాంబశివనగర్‌లో కరెన్సీనోట్లతో, మారుతీనగర్‌లో ఫౌంటెన్ సెట్టింగ్, మంగమూరు రోడ్డులో ప్రత్యేక దీపాలతో, నగరపాలక సంస్థలో బెలూన్లతో ప్రత్యేకంగా అలంకరించారు.

- ఒంగోలు కల్చరల్



జక్రయ్యహాస్పిటల్ రోడ్డులో కుమ్మరిపాలెంలో..



సాంబశివనగర్‌లో కరెన్సీ నోట్లతో..





మారుతీనగర్‌లో ఫౌంటేన్‌లో..



మంగమూరురోడ్డులో ప్రత్యేక దీపాలంకరణలో..



బత్తాయిలతో అలంకరణ..



గద్దలగుంటలో..

## బ్యాంకర్ల ఇంటర్వ్యూలు పూర్తి

**ఒంగోలు అర్బన్ :** సబ్సిడీ రుణాలకు సంబంధించి అర్బన్ ప్రాంతాల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, కాపులకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్న బ్యాంకర్ల ఇంటర్వ్యూలు మంగళవారంతో ముగిశాయి. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 1820 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా దాదాపుగా 700 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 35 బ్యాంకుల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## హెచ్‌ఎంల పదోన్నతులకు పచ్చజెండా

**ఒంగోలు :** జిల్లాలోని 16 మంది స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించేందుకు గుంటూరు ఆర్‌జేడీ శ్రీనివాసరెడ్డి పచ్చజెండా ఊపారు. ఈ మేరకు గతంలోనే పదోన్నతుల ప్యానెల్ అప్రూవ్ అయినందున వారికి ఈనెల 31వ తేదీ సాయంత్రం కౌన్సెలింగ్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వాలని డీఈఓను ఆదేశించారు. అంతేకాకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా పదోన్నతుల కౌన్సెలింగ్ చేపట్టాలన్నారు. అకడమిక్ అంశాలపై ఎంఈఓలు, ఉప విద్యాశాఖాధికారుల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వాటితో పాటు డీఈఓ పూల్‌లో ఉన్న 29 మంది ఉపాధ్యాయులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. వారిని కూడా పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని సూచిస్తూ వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని, వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉత్తర్వులు బుధవారం ఆన్‌లైన్‌లో వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా కౌన్సెలింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఈటీలు 16, ఉర్దూ 2, ఇంగ్లిష్ 3, ఫిజికల్ సైన్స్ 6, బయోలాజికల్ సైన్స్ 2 మొత్తం 29 మంది ప్రస్తుతం డీఈఓ పూల్‌లో కొనసాగుతున్నారు.

## ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల గడువు పొడిగింపు

**ఒంగోలు :** ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల గడువు సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు విద్యార్థుల చేత దరఖాస్తులు చేయించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా గుర్తింపు పొందిన పాఠశాలలు ఐదుగురిని, ప్రాథమిక పాఠశాలలు 6వ తరగతి నుంచి తరగతికి ఒకరు చొప్పున విద్యార్థులచే దరఖాస్తు చేయించాలన్నారు. ప్రాజెక్టు రిపోర్టు పంపే సమయంలో ఎంఎస్ వర్డ్, పీడీఎఫ్ రూపంలో పంపాలని డీఈఓ సూచించారు. రిపోర్టులు పంపని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం

**ఒంగోలు టౌన్ :**

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నగర సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు కె. సామ్రాజ్యం, కె. గోపీ, యూకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థలో వివిధ కేటగిరిల్లో 800 మంది కార్మికులు పనిచేస్తున్నా, వారికి ప్రతినెలా వేతనాలు చెల్లించడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సమస్యల గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకునేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి కార్మికులంతా హాజరుకావాలని కోరారు.

### రేపు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై సభ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గురువారం సాయంత్రం 5:30 గంటలకు స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు సీపీఎం నగర కార్యదర్శి జీవీ కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. సభలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

**ఒంగోలు క్రైం :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఎస్పీ బి.సత్య ఏసుబాబు మంగళవారం చెక్కు అందజేశారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ నెల 7న కిర్లంపూడి నుంచి ఒంగోలు వస్తుండగా జరిగిన ప్రమాదంలో డ్రైవర్ సింగా సురేష్ మృతి చెందాడు. అందుకు గాను పోలీస్ డెత్ రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయలను కుటుంబ అవసరాల నిమిత్తం అందించారు. చెక్కును సురేష్ భార్య దేవమ్మకు అందజేశారు.

దేవమ్మ తన ముగ్గురు సంతానంతో ఎస్పీని కలిసి తన కుటుంబ పరిస్థితులను వివరించారు. దీంతో స్పందించిన ఎస్పీ సత్య ఏసుబాబు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను వెంటనే వచ్చేలా చేపట్టాలని పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు నర్రా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగం రామనాథం, ఏఆర్ ఏఎస్పీ టి.శివారెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ ఉప్పుటూరి నాగరాజు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ మనోహర్, ఆర్ఎస్సై రాజారావు ఉన్నారు.

## 2న దివ్యాంగుల పరికరాలు పంపిణీ

- కంభం స్క్రీనింగ్ పరీక్షల్లో పాల్గొన్న వికలాంగులకు అందజేత
- ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి



**ఒంగోలు అర్బన్:** గత ఏడాది కంభం పట్టణంలో దివ్యాంగులకు నిర్వహించిన స్రీనింగ్ పరీక్షల్లో పాల్గొన్న దివ్యాంగులకు సెప్టెంబర్ 2వ తేదీ కంభం జూనియర్ కాలేజీ ఆవరణలో ఉదయం 11 గంటల నుంచి దివ్యాంగులకు అవసరమైన పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ లాడ్స్, ఆల్ ఇండియా లింబ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2016లో కంభం పట్టణంలో దివ్యాంగులకు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీ వైవీ తెలిపారు. క్యాంపులో హాజరైన దివ్యాంగలకు సంబంధించి ట్రై సైకిళ్లు, మోటరైజ్డ్ సైకిల్, చెవిటి మిషన్లు, చేతి కర్రలు వచ్చే నెల 2వ తేదీ పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో కంభం పట్టణంలో హాజరైన అభ్యర్థులు మాత్రమే హాజరై పరికారాలను పొందాలని తెలిపారు.

## ఓపెన్ స్కూల్‌ను పరిశీలించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్

**కందుకూరురూరల్:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ఓపెన్ స్కూల్‌ను రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.శైలజాలక్ష్మీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా అనేక మంది మధ్యలో ఆగిపోయిన విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికే కాకుండా ఉన్నత విద్యను అభ్యసించడానికి మంచి అవకాశం అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న ఓపెన్ స్కూల్‌లలో కందుకూరు కేంద్రం అత్యుత్తమంగా పని చేస్తుందన్నారు. భవిష్యత్‌లో కూడా ఉత్తమమైన ఎన్‌రోల్‌మెంట్‌తో తరగతులు చక్కగా నిర్వహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్‌లో నూతనంగా పదో తరగతిలో, ఇంటర్మీడియట్ చదువుకొని కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయి చదువులు మానేసిన వారుకి మంచి అవకాశం ఉందన్నారు. పది, ఇంటర్‌లో ఏ సబ్జెక్టు ఫెయిల్ అవుతారో ఆ సబ్జెక్టులో ఓపెన్ స్కూల్‌లో చదువుకొని పాసయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 31వ తేదీ లోపు ప్రవేశానికి చివరి తేదీ అని చెప్పారు. అడ్మిషన్లు పెంచేందుకు ప్రయత్నించాలని కో ఆర్డినేటర్ కె.రవీంద్రకు సూచించారు. ఆమె వెంట హెచ్ఎం డి.అనూరాధ, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ బి.గోవిందయ్య, స్టాఫ్ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ బి.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అడ్మిషన్లు కోసం 7032609904ను సంప్రదించాలని కోరారు.

# సృజనకు ఆహ్వానం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ అవార్డుల పోటీ
- 31వ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల గడువు

**పొదిలి:** విద్యార్థులు, బాలలు తమ సృజనాత్మకత, సాంకేతిక ఆలోచనలను ఆవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అవకాశం కల్పిస్తుంది. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ 2017 పేరున జాతీయ స్థాయి అవార్డులు అందించనున్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తే జాతీయ స్థాయిలో విజేతలు కావొచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర, సాంకేతిక శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థ. ఇది హనీబా నెట్‌వర్క్, ఎన్‌ఆర్ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తుంది. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో విద్యార్థుల నుంచి 1,54,500 దరఖాస్తులు రాగా, వీటిలో ఉత్తమమైన 201 మందిని ఎంపిక చేసి జాతీయ అవార్డులను అందజేశారు. ప్రతి సంవత్సరం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పిల్లల సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. అదే రోజున విజేతలను కూడా ప్రకటిస్తున్నారు. అవార్డు పొందిన ప్రాజక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శన కూడా ఉంటుంది.



ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న విద్యార్థిని



ప్రాజెక్టు నమూనా గురించి వివరిస్తున్న విద్యార్థులు

### అవార్డుల లక్ష్యం

▶ విద్యార్థుల్లో సృజనాత్మకత దాగి ఉంటుంది. వారు వేసే మౌలిక ప్రశ్నలను ఎందుకు ఆపాలి, పాత ప్రాజెక్టుల ఆలోచనల్లోనే ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచి వారిని సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయాలి.

▶ వారి కుటుంబాలు ఇరుగు పొరుగు, సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను పరిష్కరించే ఆలోచనలు వృద్ధి చేయాలి. సంప్రదాయక విజ్ఞానాన్ని, విధానాలను నేర్చుకునేందుకు ప్రోత్సహించాలనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తారు.

▶ విద్యార్థులు, పిల్లలు తమ కుటుంబ పెద్దల నుంచి, ఇరుగు పొరుగు నుంచి సంప్రదాయక విజ్ఞాన విధానాలను పరిశీలించేలా ప్రోత్సహించటం, వైజ్ఞానిక సంప్రదాయ వారసత్వాన్ని ఒక తరం నుంచి మరొక తరానికి అందించేలా చూడటం ఈ కార్యక్రమ లక్ష్యం.

### పోటీల్లో పాల్గొనాలంటే

▶ 12వ తరగతి విద్యా స్థాయి వరకు (ఇంటర్ మీడియట్), 17 సంవత్సరాలు వయసు లోబడి ఉన్న బడిలోని విద్యార్థులు, బడి వెలుపలి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.

▶ విద్యార్థులు వారి సొంత సృజనాత్మకత ఆలోచనలను ఆవిష్కరించేలా పంపాలి. అన్ని విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చును. ఒకరు వ్యక్తిగతంగా ఎన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు అయినా పంపిచవచ్చు. బృందాలుగా కూడా ఆవిష్కరణలు, ఆలోచనలు పంపవచ్చు.

▶ ఈ నెల 31వ తేదీ లోపు ఎంట్రీలను పంపించాలి. గడువు ముగిసిన తరువాత వచ్చిన ఎంట్రీలను తదుపరి సంవత్సరం పరిగణనలోకి తీసుకుంటారు.

### ఆన్‌లైన్‌లో ఇలా

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ఎన్ఐఎఫ్.ఓఆర్‌జీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి.

▶ కనిపించే ముఖ చిత్రంలో కింది భాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ కాంపిటేషన్ అనే కాలం క్లిక్ చేయాలి.

▶ అక్కడ మీ వివరాలు, మీ ఆలోచనలు నమోదు చేయాలి. ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చా కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి. మరిన్ని వివరాలను వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చు. 2008 నుంచి 2016వ సంవత్సరం వరకు అవార్డులు పొందిన వారి వివరాలు, వారు సబ్‌మిట్ చేసిన ప్రాజెక్టుల గురించి తెలుసుకోవచ్చు. వీటిని పరిశీలిస్తే ఎలాంటి ప్రాజెక్టులు నమోదు చేయవచ్చో, దానికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో ఎలాంటి ప్రాజెక్టులు ఆవిష్కరణ చేయవచ్చునో అవగాహన కలుగుతుంది.

# ప్రతి మరుగుదొడ్డికి జియోట్యాగింగ్

- డిసెంబర్ నాటికి ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించుకుందాం
- స్వచ్ఛగ్రాహీల అవగాహన సదస్సులో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి




మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి

**ఒంగోలు:** ప్రతి మరుగుదొడ్డికి జియోట్యాగింగ్ తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి అన్నారు. స్థానిక పాత జెడ్పీ సమావేశ మందిరంలో స్వచ్ఛగ్రాహి కార్యకర్తలకు జియోట్యాగింగ్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3.83 లక్షల మరుగుదొడ్లకు 1.85 లక్షలు పూర్తయ్యాయని మరో 1.98 లక్షల మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సిగా ఉందని తెలిపారు. ఈ నిర్మాణాల పూర్తిని థర్డ్ పార్టీ ఏజెన్సీకి కాదని స్వచ్ఛగ్రాహీలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మరుగుదొడ్డి పూర్తి చేసేందుకు స్వచ్ఛగ్రాహీలకు నగదును ఇస్తామని, అవి నేరుగా వారి అకౌంట్‌లలోనే జమ అవుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1010 పంచాయతీల్లో 1300 మంది స్వచ్ఛగ్రాహిలు పనిచేస్తున్నారని చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లా చివరి స్థానంలో ఉందని, మరో పది రోజుల్లో మొదటి లేదా రెండో స్థానంలోకి తీసుకురావాలని సూచించారు. వంద కంటే తక్కువ మరుగుదొడ్లు నిర్మించాల్సిన పంచాయతీలు 300, రెండు వందల కంటే తక్కువ మరుగుదొడ్లు నిర్మించాల్సిన పంచాయతీలు 300 ఉన్నాయని, ఇవన్నీ అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.

### నెట్‌వర్క్ సమస్య తలెత్తితే సమాచారమివ్వండి

ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు నెట్‌వర్క్ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని డీఆర్‌డీఏ పీడీ ఎం.ఎస్.మురళి చెప్పారు. లబ్ధిదారుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి రోజు సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఎక్కడైనా నెట్‌వర్క్ సమస్య ఉంటే వాటిని ఎక్స్‌పోర్ట్ విభాగంలో సేకరించి వాటిని నెట్‌వర్క్ ఉన్న ప్రాంతం నుంచి అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ ఇన్‌చార్జి సీఈఓ బివి సాయికుమారి మాట్లాడుతూ వంద శాతం ఓడిఎఫ్ కావాలంటే అందుకు మహిళలే పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే పూర్తయిన మరుగుదొడ్లను జియోట్యాగింగ్ చేస్తే ప్రతి ఒక్కదానికి రూ. 5లు మీ అకౌంట్‌లో జమ అవుతాయని స్వచ్ఛగ్రాహీలకు చెప్పారు. స్వచ్ఛగ్రాహీల ట్యాబ్‌లలో సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తడంతో పరిష్కారం కోసం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా, దానిని అర్థం చేసుకోలేని వారికి నేరుగా సాఫ్ట్‌వేర్ సరిచేసే విధాన ప్రక్రియను అధికారులు చేపట్టారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలి



దివ్యదర్శనం యాత్రకు బయల్దేరుతున్న భక్తులు

**టీటీడీ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యుడు ధనుంజయ**

**త్రిపురాంతకం:** హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని టీటీడీ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యుడు యామర్తి ధనుంజయ అన్నారు. త్రిపురాంతకం మండలంలో దివ్యదర్శనం బస్సు యాత్రను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యదర్శనం యాత్రకు బయల్దేరిన యాత్రికులు బక్కు ఎక్కిన దగ్గర నుంచి తిరిగి వచ్చే వరకు ఏర్పాట్లన్నీ ఉచితమన్నారు. ఎస్ఎస్ఎఫ్ మండల ప్రచారక్ కె.వి.రమణారెడ్డి మాట్లాడుతూ మండలం నుంచి రెండు వందల మంది భక్తులను దివ్య దర్శనం యాత్రకు పంపుతున్నట్లు తెలిపారు. దివ్య దర్శన యాత్రికులకు త్రిపురాంతకం ఆలయాల ఈఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా త్రిపురాంతకంలోని కేజీ రోడ్డుపై నగరసంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్ మండల కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, వీహెచ్‌పీ కార్యదర్శి వెలుగూరి రామచంద్రయ్య పాల్గొన్నారు.

# పీడీసీసీలో కొనసాగుతున్న రాజీనామాల పర్వం

**డైరెక్టర్ల పదవికి మరో ముగ్గురు రాజీనామా**

**ఒంగోలు:** ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్లు మరో ముగ్గురు రాజీనామా చేస్తూ సహకార శాఖా మంత్రికి మంగళవారం తమ రాజీనామా ప్రతులను పంపారు. ఇప్పటికే చైర్మన్‌తో సహా 11 మంది రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సానికొమ్ము రామ రాఘవరెడ్డి, పల్లా రామచంద్రరావు, కొత్తకోట మురహరి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. దీంతో రాజీనామా చేసిన డైరెక్టర్ల సంఖ్య 14కు చేరింది. మొత్తం 21 మందిలో రెండువంతుల మంది రాజీనామా చేశారు. ఇక మిగిలింది ఏడుగురు డైరెక్టర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో వారిలో ఇంకెంతమంది రాజీనామాకు సంసిద్ధులవుతారో అనే చర్చ కొనసాగుతోంది.

### ఎటువంటి అక్రమాలు జరగలేదు: పీడీసీసీబి చైర్మన్ ఈదర మోహన్‌బాబు

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో అక్రమాలు జరిగినట్లుగా వస్తున్న వార్తలు అవాస్తవమని పీడీసీసీబీ చైర్మన్ ఈదర మోహన్‌బాబు పేర్కొన్నారు. నిజంగా తాము అక్రమాలు చేసినట్లుగా భావిస్తే సహకార శాఖా మంత్రి తక్షణమే తమ రాజీనామాలు ఆమోదించి ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టాలని కోరుతున్నామన్నారు. కేవలం పీడీసీసీ బ్యాంక్ ఎదుగుదలను సహించలేని సహకార శాఖ కమిషనర్, మరో ఇద్దరు ఉద్యోగులు సహకార వ్యవస్థకు కలుగజేస్తున్న విఘాతాన్ని సహించలేకే తాను రాజీనామా చేసినట్లు తెలిపారు. రూ. 800కోట్ల పబ్లిక్ డిపాజిట్లు, రూ. 1500 కోట్ల టర్నోవరు కలిగిన బ్యాంకు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టాలని మాత్రామే తాను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# సియోని హత్య కేసు నిందితుడు అరెస్టు.?

కనిగిరి :

జిల్లాలో సంచలనం సృష్టించిన చిన్నారి సియోని హత్య, లైంగికదాడి కేసులో నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. గత నెల 20న పీసీ పల్లి మండలం పెదఇర్లపాడులో చిన్నారి సియోనిపై అత్యంత దారుణంగా లైంగికదాడికి పాల్పడి ఆపై హత్య చేసి చెరువులో పడేసిన విషయం తెలిసిందే.

ఈ సంఘటనపై నమోదైన కేసును ఎస్పీ సత్య ఏసుబాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తును పర్యవేక్షించారు. ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల పోలీస్, సీసీఎస్ టీంలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు నిందితుడు రావూరి పేరయ్య అలియాస్ మల్లికార్జునను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.


చిన్నారి సియోను (ఫైల్)

నిందితుడి వద్ద సెల్‌ఫోన్ లేకపోవడంతో అతడిని పట్టుకునేందుకు పోలీసులు అష్టకష్టాలు పడ్డారు. చివరకు గుంటూరు శివారు ప్రాంతాల్లోని గుడిసెల్లో కనిగిరి, కందుకూరు పోలీస్ టీంలు రాత్రివేళ అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిందితుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని శివారు గ్రామానికి చెందిన పేరయ్య.. బతుకు దెరువు నిమిత్తం గుంటూరు జిల్లాలో ఉంటున్నాడు. స్వతహాగా నేరచరిత్ర కలిగిన వాడైన పేరయ్య.. తన అత్త పీసీ పల్లి మండలం నేరేడుపల్లిలో ఉండటంతో అప్పుడప్పుడూ వచ్చి వెళ్తుంటాడు.

ఈ క్రమంలో పెదఇర్లపాడు మద్యం బెల్టుషాపు వద్ద సియోని తండ్రికి, నిందితుడికి మధ్య పరిచయం ఏర్పడింది. సియోని తండ్రికి పూటుగా మద్యం తాపించిన నిందితుడు.. మళ్లీ మద్యం కోసం అతన్ని పంపించాడు. ఆ సమయంలో చిన్నారిని చెరువులోకి తీసుకెళ్లి ముందుగా కమ్మలు, పట్టీలు తీసుకున్నాడు. ఆపై కామంతో మానవ మృగంలా వ్యవహరించి చిన్నారిపై లైంగికదాడికి పాల్పడి హత్య చేశాడు. కాగా, నిందితుడి అరెస్టును పోలీసు అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**దర్శి :** అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన దర్శి పట్టణంలోని పొదిలిరోడ్డు పిల్లకాలువ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. గొర్లపాటి రమేష్ (30) అనే యువకుడు ఇంట్లో చీరతో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఒంటిపై కుంకుమ కొట్టుకుని ఉన్న రమేష్.. ఉరివేసుకుని మోకాళ్లపై కూర్చుని ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎస్సై సుబ్రహ్మణ్యం ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికులను విచారించారు.


రమేష్ మృతదేహం

## యువకుడు ఆత్మహత్య

**తాళ్లూరు :** ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాళ్లూరు మండలంలోని రామభద్రాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వేమా సురేష్ (22) తూర్పుగంగవరం గ్రామంలో ఫ్యాన్సీ షాపు నడుపుతున్నాడు. మంగళవారం ఉదయం షాపులో ఆత్మహత్య చేసుకున్నాడని తెలియడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడ గుమిగూడారు. వివాహేతర సంబంధమే ఆత్మహత్యకు కారణమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. తల్లిదండ్రులు, బంధువులు ఘటనా స్థలంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై వెలగ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


ఆత్మహత్య చేసుకున్న వేమా సురేష్

## రైలు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

**చీరాల అర్బన్ :** రైలు ఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పేరాలకు చెందిన పేరాల గోపాలరావు (64) సోమవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో పరిసర ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం కారంచేడు రైల్వేగేటు సమీపంలో వృద్ధుడి మృతదేహం పడి ఉండగా, దుస్తుల ఆధారంగా గోపాలరావుగా గుర్తించారు. రాత్రి వేళలో ప్రమాదవశాత్తూ రైలు ఢీకొని మృతిచెంది ఉంటాడని భావిస్తున్నట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు.


మృతిచెందిన గోపాలరావు

## బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్‌గా ఏఎస్సై విద్యాసాగర్


ఏఎస్సై విద్యాసాగర్‌ను సన్మానిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు

ఒంగోలు క్రైం :

బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్‌గా చీరాల వన్‌టౌన్‌లో పనిచేస్తున్న ఏఎస్సై కె.విద్యాసాగర్ ఎంపికయ్యారు. ఆ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ బి.సత్య ఏసుబాబు విద్యాసాగర్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. బెస్ట్ పోలీస్ ఆఫ్ ద వీక్ సర్టిఫికెట్‌తో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ నెల 14న చీరాల ముంతావారిసెంటర్‌లో బానిగల శ్యాంబాబుపై ఇద్దరు దుండగులు కత్తులతో దాడి చేసి పరారయ్యారు. ట్రాఫిక్ డ్యూటీలో హోంగార్డు ఉన్న కె.వెంకటేశ్వర్లు ఆ సమాచారాన్ని వన్‌టౌన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కె.విద్యాసాగర్‌కు అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న విద్యాసాగర్.. కత్తిపోట్లతో ఉన్న బాధితుడి శరీరం నుంచి రక్తం కారకుండా గుడ్డతో కట్టుకట్టాడు. అనంతరం ప్రథమ చికిత్స కోసం చీరాలలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆపై మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయన సేవలను కొందరు ప్రజలు సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి వాట్సాప్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో అవి ప్రజల్లో పోలీసులకు మంచిపేరు తెచ్చిపెట్టాయి. వాటిని గుర్తించిన ఎస్పీ.. బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్‌గా విద్యాసాగర్‌ను ఎంపిక చేసి అభినందించారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ బి.మరియదాస్, ఎస్పీ సీసీ సందాని భాషా, తదితరులు ఉన్నారు.

## కత్తితో గొంతు కోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

కనిగిరి :

కత్తితో గొంతు కోసుకుని యువకుడు ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మంగళవారం కనిగిరిలో జరిగింది. ఆ వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని ఇందిరాకాలనీ మొదటి వీధిలో నివాసం ఉంటున్న ఆర్.చినకోటిరెడ్డి కుమారుడు గోపి డిగ్రీ పూర్తిచేసి పూల డెకరేషన్, క్యాటరింగ్ పనికి వెళ్తున్నాడు.


చికిత్స పొందుతున్న గోపి

ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో కూరగాయలు తరిగే కత్తితో గోపి గొంతు కోసుకున్నాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ కేకలు వేయగా, మానసిక వికలాంగురాలైన అతని అక్క చూసి ఇరుగుపొరుగు వారికి, ఆ సమీపంలో నివసించే పెద్ద అక్కకు తెలిపింది. వారంతా అతన్ని హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకెళ్లారు. ప్రాణాపాయం తప్పినట్లు వైద్యులు తెలిపారు. గోపి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## గొలుసు లాక్కుని వెళ్తున్న వ్యక్తి పట్టివేత

### పోలీసులకు అప్పగింత

సింగరాయకొండ :

మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కుని పారిపోతున్న వ్యక్తిని స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ విద్యానగర్ వద్ద మంగళవారం జరిగిన ఈ సంఘటన వివరాల్లోకెళ్తే... విద్యానగర్ 8వ లైనులో నివసిస్తున్న పడవల సుబ్బరత్నమ్మ కూరగాయలు కొనుక్కుని ఇంటికి తిరిగి వెళ్తోంది. ఎదురుగా నడుచుకుంటూ వచ్చిన గుర్తుతెలియని


పట్టుబడిన నిందితుడిని కట్టేస్తున్న స్థానికులు


వ్యక్తి ఆమె మెడలోని సుమారు 60 వేల రూపాయల విలువైన రెండున్నర సవర్ల గొలుసును లాక్కుని పరిగెత్తాడు. సుబ్బరత్నమ్మ కేకలు వేయడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై దుండగుడిని వెంబడించి పట్టుకున్నారు. తాళ్లతో కట్టేసి దేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించారు.

ఈ ప్రాంతంలో గతంలో మోటారు సైకిళ్లపై వచ్చి చెయిన్ స్నాచింగ్‌కు పాల్పడి తప్పించుకునే వారని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం పట్టుబడిన నిందితుడి ద్వారా అయినా గతంలో నమోదైన కేసులు ఛేదించి న్యాయం చేయాలని పోలీసులను బాధితులు కోరుతున్నారు.

## ఒంగోలులో దోపిడీ

*కత్తితో బెదిరించి రూ.10 వేలతో పరారీ*

**ఒంగోలు క్రైం :** స్థానిక మంగమూరు రోడ్డులోని గాంధీ నగర్ ఐదో లైన్‌లో మంగళవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో దోపిడీ జరిగింది. స్థానికంగా చిల్లర కొట్టు నిర్వహించుకుంటున్న కర్నా ధనలక్ష్మి భర్త గురవయ్య ఓ శుభకార్యం నిమిత్తం సోమవారం స్వగ్రామమైన మార్కాపురం వెళ్లాడు. తన ఇద్దరు చిన్న పిల్లలతో ఇంట్లో ధనలక్ష్మి నిద్రిస్తుండగా, వెనుకవైపు కిటికీలో నుంచి తలుపు ఘడియ తొలగించి గుర్తుతెలియని దుండగుడు లోపలికి ప్రవేశించాడు. కత్తి చూపించి ధనలక్ష్మిని బెదిరించాడు. నగదు, బంగారు ఆభరణాలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేవని మొత్తుకున్నా వినిపించుకోకుండా చంపుతానని కుతికమీద కత్తి పెట్టి బెదిరించాడు. చేసేదిలేక వ్యాపార అవసరాల నిమిత్తం బీరువాలో ఉంచిన రూ.10 వేలు తీసిచ్చింది. అరిస్తే పిల్లలను చంపేస్తానని బెదిరించి దుండగుడు పరారయ్యాడు. ఉదయాన్నే భర్తకు ఫోన్‌చేసి విషయం చెప్పడంతో మార్కాపురం నుంచి ఒంగోలు చేరుకున్న గురవయ్య.. తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాలూకా సీఐ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.



# my సెల్ఫీ గణేశ..!

వినాయక చవితి అనంతరం మండపాల్లో కొలువుదీరిన వినాయకునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. చాలా ప్రదేశాల్లో విగ్రహాలు ఇప్పటికే నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పలు చోట్ల ఔత్సాహికులు తాము కొలిచిన విగ్రహాలతో ఫొటోలు దిగి 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశ' కు పంపిస్తున్నారు.

వాట్సాప్ నంబర్ : 9010203645

- సాక్షి, ఒంగోలు



జాహ్నవి, గీతిక, క్రాంతి, ఒంగోలు



కె.హరిప్రసాద్, ఇందిరాకాలనీ, కనిగిరి



అజయ్‌కుమార్, యు.ఎస్.ఏ



పి. పవన్ రెడ్డి, పేర్నమిట్ట



వై.కుశల్, ఒంగోలు



బి.హర్షిత్‌రెడ్డి, వీఐపీ రోడ్, ఒంగోలు



బి.స్రవంతి, శ్రీసిరి
జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం



సహస్ర, ఒంగోలు



రాహుల్, ధనుష్‌రాజేష్, అమ్మనబ్రోలు



డి.బాబు,
కేశవస్వామి
పేట,
ఒంగోలు



పసుపు గణపతితో
రమ్య, సౌమ్య, చీరాల

'స్పాట్'కు

# నో క్యాష్




విడుదల చేసింది (సెకండ్ సెమిస్టర్)

తొలి విడత
రూ. 20, 38,400

రెండో విడత
రూ. 8, 27,000

విడుదల కావాల్సింది
రూ. 8, 26,482

మొదటి సెమిస్టర్ బకాయి
మూల్యాంకన ని
రూ. 2,3



జలపాతంలా వెళుతున్న లీకేజ్ వాటర్



నీటిలో స్నానం చేస్తున్న యువకుడు

కంభం చెరువులో చేరిన కొద్దిపాటి నీటిలో దిగి కేరింతలు కొడుతున్న



ఒంగోలు:

అధ్యాపకులకు స్పాట్‌వాల్యుయేషన్ (మూల్యాంకనం) నిధులు ఐదు నెలలు నుంచి అందించకపోవడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ చర్యలను నిరసిస్తూ ఆందోళనకు సిద్ధం కానున్నారు. ఈ తతంగంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిపాలనా విధానం లోపాలు బహిర్గతమయ్యాయి.

- అయిదు నెలలు దాటినా అధ్యాపకులకు అందని మూల్యాంకనం రుసుం
- యూనివర్సిటీ వ్యవహారంపై ఆగ్రహం
- ఆందోళనకు సిద్ధమవుతున్న గురువులు

### లక్షల్లో బకాయిలు

విద్యార్థి జీవితంలో పరీక్షలే కీలకం. ఇందులో మూల్యాంకనానిది మొదటి పాత్ర. అయితే పేపర్లను దిద్దే అధ్యాపకుల కష్టాన్ని కూడా గుర్తించలేని దుస్థితి నెలకొంది. 2016–17 డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షల మూల్యాంకనం మార్చిలో జరిగింది. మూడో సంవత్సరానికి సంబంధించి 41992 జవాబు పత్రాలు, రెండో సెమిస్టర్‌కు సంబంధించి 35889 జవాబు పత్రాలు, నాలుగో సెమిస్టర్‌కు సంబంధించి 23971 జవాబు పత్రాలను అధ్యాపకులు మూల్యాంకనం చేశారు. దీనికి గాను వారికి రూ. 32,95,208 చెల్లించాల్సి ఉంది. అలాగే క్యాంపు నిర్వహణ ఖర్చులు రూ. 3,56,784, కంటింజెన్సీ రూ. 39890 వెరసి మొత్తంగా రూ. 36,91,882 యూనివర్శిటీ నుంచి విడుదల చేయాల్సి ఉంది.

కానీ తొలి విడత రూ. 20, 38,400, రెండో విడత రూ. 8.27లక్షలు విడుదల చేశారు. అంటే ఇంకా విడుదల కావాల్సిన మొత్తం రూ. 8,26,482గా ఉంది. ఇది కాకుండా సెప్టెంబర్/అక్టోబరు 2016లో జరిగిన మూల్యాంకనానికి సంబంధించి నోడల్ కాలేజీ(సెంటర్)కి మూల్యాంకన నిధులు రూ. 2,32,188 కూడా యూనివర్సిటీ బకాయిల కింద ఉన్నాయి. అంటే మొత్తం రూ. 10,58,670 విడదల కావాల్సి ఉంది.





### పాత ధరలే నిర్ణయిస్తారా?

ఇటీవల యూనివర్సిటీలోని అన్ని విభాగాల్లో మార్పులు జరిగాయి. దీంతో అధికారులు ఒక స్థానం నుంచి మరో స్థానానికి బదిలీ అయ్యారు. ఉదయ్‌కుమార్ కోఆర్డినేటర్‌గా ఉండగా నిధులు తక్షణమే విడుదలయ్యేవి. కానీ ప్రస్తుతం ఆయన స్థానంలో రోశయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వసూనే ప్రస్తుతం పెరిగిన రేట్లు ప్రకారం కాకుండా పాత విధానం ప్రకారం నిధులు విడుదల చేశారు. అంటే స్క్రిప్టకు రూ.13, నాన్ లోకల్ వారికి డీఏ రూ. 225, లోకల్ వారికి కన్వీయన్స్ రూ. 90 చొప్పున పేర్కొన్నారు. కానీ వాస్తవానికి 2015 నుంచి పెంచిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దాని ప్రకారం స్క్రిప్ట్‌కు రూ.15, నాన్ లోకల్ డీఏ రూ.300, లోకల్ కన్వీనియన్స్ రూ.110 చొప్పున నిర్ణయించారు. అయితే మూల్యాంకనంలో పాల్గొనే చీఫ్ ఎగ్జామినర్లు, బాయిస్, క్లర్కులు, క్యాంప్ ఆఫీసర్, స్క్రూటినైజర్లు ఇలా అందరికీ రేట్లు మారతాయి. ఇది కేవలం ఒంగోలు పరిస్థితి అనుకుంటే పొరపాటే. చీరాల మూల్యాంకన కేంద్రానికి రూ. 8 లక్షలు, గుంటూరు మూల్యాంకన కేంద్రానికి రూ. 5లక్షలు, నరసరావుపేట మూల్యాంకన కేంద్రానికి రూ. 6.50 లక్షలు విడుదల కావాలని ప్రాథమికంగా తెలిసింది.

### నిధులు ఏమయ్యాయి?

అసలు మూల్యాంకనం నిధులు ఎందుకు విడుదల కావడంలేదో అర్థంకాని అధ్యాపకులు యూనివర్శిటీ కోఆర్డినేటర్‌ను సంప్రదించారు. ఆయన తాము ఇవ్వాల్సిన మొత్తం నిధులు విడుదలచేశామని పేర్కొనడంతో నిధులకు సంబంధించి గందరగోళం జరిగిందనే ఆవేదన ప్రైవేటు కాలేజీల్లో విద్యనభ్యసించే అధ్యాపకుల్లో మొదలైంది. దీంతో నోడల్ కాలేజీ , పేపర్లు వాల్యుయేషన్ సెంటర్ అయిన డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలోనే ఏదో గందరగోళం జరిగిందనే అనుమానం వారిలో మొదలైంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌ను సంప్రదించడమా లేక ఆందోళన బాట పట్టడమా అనే దానిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకునే దిశగా ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచిస్తున్నారు.




### నిధుల విడుదల జాప్యంతోనే సమస్య

యూనివర్సిటీ నుంచి నిధుల విడుదల్లో జాప్యం కారణంగానే సమస్య నెలకొంది. దీనిపై ఇప్పటికే మా కాలేజీ స్టాఫ్ రెండుసార్లు యూనివర్సిటీకి వెళ్లి పూర్తిస్థాయిలో వివరించారు. అయినప్పటికీ యూనివర్సిటీ అకౌంట్స్ విభాగం నుంచి మాత్రం నిధులు విడుదలకావడంలేదు. ఇవి విడుదలైతే తక్షణమే అందిస్తాం.

– డాక్టర్ డి.ఆంజనేయులు,
డీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ



# అందానికో హగ్!

- ప్రకృతి ఒడిలో కంభం చెరువు
- సెలవు రోజుల్లో చెరువు తీరానికి తరలి వస్తున్న ప్రజలు
- ముందుకు కదలని పర్యాటక కేంద్రం ప్రతిపాదన

రవి బైక్‌పై షికారుకు బయలు దేరాడు. మధ్యలో ఫోన్ వచ్చింది. ఆన్ చేసి చూస్తే ప్రకాష్. ‘హాయ్ ఎలా ఉన్నావ్’ అని అడిగాడు. ‘ఏముందీ.. బైక్ మీద ఉన్నా’ చెప్పాడు రవి. ‘అయితే కంభం చెరువు కట్టమీదకు వెళదామా’ అని అడగ్గానే ఇటు నుంచి ‘ఎస్’ అనే సమాధానం వెళ్లింది. ఇద్దరూ కలిసి కంభం చెరువు కట్టపై ఎక్కగానే తన్మయత్వం పొందారు. ‘వావ్ వాట్ ఏ బ్యూటీ స్పాట్’ అని ఒకరికొకకు హగ్ ఇచ్చుకున్నారు. వీళ్లే కాదు.. ఎవరు అక్కడకు వెళ్లినా ప్రకృతి పంచే అందాలకు ఫిదా అవ్వాల్సిందే. ఈ చెరవు ఇప్పటిదా? దాదాపు 500 ఏళ్ల క్రితం శ్రీకృష్ణ దేవరాయల సతీమణి వరద రాజమ్మ ముందు చూపుతో నిర్మించారు. అందుకే ఇప్పటి దాకా ఈ ప్రాంతంలో సాగు,తాగు నీరు అందించడమే కాదు.. ప్రకృతి రమణీయతకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారింది. రెండు కొండల నడుమ ఆనకట్ట నిర్మించారు. అలాగే ఈ చెరువులోపల ఉండే కొండలు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. సాయం వేళలో సూర్యుడు నీటిని ముద్దాడుతుంటే నీటి బొట్లు సిగ్గు పడుతూ అక్కడున్నవారిని త్వరగా వెళ్లిపొండీ అంటూ చిర్రెత్తుకోవడం పర్యాటకులకు మహదానందాన్ని పంచుతూ ఉంటుంది. ఎంతసేపైనా అక్కడే కూర్చోవాలని మనసు ఉబలాటపడుతుంది. అదివారమో.. లేదా సెలవు దినమో వచ్చిందంటే వందలాది మంది సందర్శకులు తరలిరవచ్చి భోజనాలు చేసి వెళుతుంటారు. వారం క్రితం కురిసిన భారీ వర్షానికి చెరువులో కొద్దిపాటి నీళ్లు చేరాయి. చెరువు లీకేజీ ద్వారా వెళ్లే నీరు జలపాతాన్ని తలపిస్తుంటే అందులో కుర్రకారు స్నానం చేస్తూ ఖుషీ అవుతున్నారు. కానీ చెరువును పర్యాటక కేంద్రంగా మార్చడానికి మాత్రం పాలకులకు ఇంకా తీరిక దొరకలేదు.


సందర్శకులు


కంభం చెరువు వ్యూ


చెరువు కట్టకు మరో వైపు ఇలా..

# 5 నుంచి 7 వరకు ఆశ కార్యకర్తల టోకెన్ సమ్మె

**ఒంగోలు టౌన్:** ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు చేయనున్న టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల నుంచి ఆశ కార్యకర్తలు పనిచేస్తున్నప్పటికీ వారికి ఇంతవరకు వేతనం నిర్ణయించలేదని విమర్శించారు. పనికి తగిన పారితోషికం పేరుతో వారితో చాకిరి చేయించుకుంటున్నారన్నారు. కేరళ, పశ్చిమబెంగాల్, కర్ణాటక, హర్యానా, రాజస్తాన్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ఆశ కార్యకర్తలకు వేతనాలు చెల్లిస్తుంటే, రాష్ట్రంలో మాత్రం వారికి పారితోషికం పేరుతో సరిపుచ్చుతున్నారని విమర్శించారు. ఆ పారితోషికం కూడా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ కార్యకర్తలకు వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మూడు రోజులపాటు నిర్వహించనున్న సమ్మెలో భాగంగా 5వ తేదీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ధర్నాలు, 6వ తేదీ మండల కేంద్రాల్లో ధర్నాలు, 7వ తేదీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు జరుగుతాయన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు కె కోటేశ్వరి, సీహెచ్ రమాదేవి, ఎం పరిశుద్ధం, దేవకుమారి, కె.నిర్మలమ్మ, ఎన్ దుర్గాదేవి, కె.విజయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఎంహెచ్‌ఓకి సమ్మె నోటీసు అందజేశారు.



## తెలుగు భాషాభివృద్ధికి
# ప్రతి ఒక్కరూ పాటుపడాలి




తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న జిల్లా అధికార భాషా సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి

*– జిల్లా అధికార భాషా సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి*

**ఒంగోలు టౌన్:** 'తెలుగు భాషకు ఉన్న గొప్పదనం ప్రపంచంలో ఏ భాషకు లేదు. అష్టావధానం, శతావధానం వంటి ప్రక్రియలు తెలుగు భాషలోనే ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక మాండలికం, వ్యవహారికం ఉండటం తెలుగు భాష ప్రత్యేకత. తెలుగు భాషను ప్రజలందరికీ చేరువ చేసిన గిడుగు రామ్మూర్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి' అని జిల్లా అధికార భాషా సంఘం అధ్యక్షుడు, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి అన్నారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార భాషా సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలంలో కొద్దిమంది పండితులకు మాత్రమే తెలిసిన గ్రాంధిక భాష అధికారిక భాషగా చెలామణి అయిందన్నారు. గిడుగు రామ్మూర్తి కృషితో వ్యవహారిక భాషగా గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు.

**ఇంగ్లిష్ అనే భావ దారిద్ర్యం నుంచి బయటకు రావాలి**

ఇంగ్లిష్‌లో మాట్లాడటం గొప్ప అనే భావ దారిద్ర్యం నుంచి ప్రతి ఒక్కరూ బయటకు రావాలని ప్రభాకరరెడ్డి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలుగు చదవడం, మాట్లాడటం నేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లో విద్యార్థులకు తెలుగు భాషపై మక్కువ పెంచేందుకు కృషి చేయాలన్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. కనీసం నెలకు ఒక పుస్తకం చదవాలని, చదివిన తరువాత దానిని ఇతరులతో పంచుకోవడం ద్వారా పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించాలన్నారు. ప్రతి ఒక్కరూ వారికి తెలిసిన పద్ధతుల్లో కవితలు, రచనలు చేసి సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంటూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

**తెలుగు భాష హృదయాన్ని తాకుతుంది – డీఈఓ**

పర భాష చెవులకు మాత్రమే చేరుతుందని, తెలుగు భాష హృదయాన్ని తాకుతోందని జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్ పేర్కొన్నారు. తెలుగు భాషలోని గొప్పదనాన్ని పిల్లలందరికీ తెలియజేస్తూ మాతృభాలోని ఆనందాన్ని వారికి పంచాలని కోరారు. భాషను అభివృద్ధి చేసుకోవడమంటే సమాజాన్ని అభివృద్ధి చేయడమేనన్నారు. తెలుగు భాషకు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ సామాన్య ప్రజలకు చేరువ చేసిన ఘనత గిడుగు రామ్మూర్తికే దక్కుతుందన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా వెనుకాడకుండా పిల్లలకు అర్థమయ్యే భాషలో బోధన చేయాలని ఉద్యమించిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీసుధ, ఒంగోలు, పరుచూరు, ఉప విద్యాశాఖాధికారులు ఏ దయానంద్, సాల్మన్, పరిషత్ విద్యాశాఖాధికారి శేషయ్యతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, తెలుగు పండితులు పాల్గొన్నారు.

# జిల్లాలో 10.3 మిల్లీమీటర్ల సగటు వర్షం

**ఒంగోలు టౌన్ :**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సగటు వర్షపాతం 10.3 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఒంగోలు 22.4, టంగుటూరు 33.2, కొత్తపట్నం 21.6, నాగులుప్పలపాడు 4.2, చీమకుర్తి 14.4, మద్దిపాడు 33, సంతనూతలపాడు 24.4, అద్దంకి 3.6, కొరిశపాడు 1.2, జే పంగులూరు 3.2, యద్దనపూడి 1.4, చీరాల 56.4, వేటపాలెం 4.4, చినగంజాం 19, పర్చూరు 8.4, ఇంకొల్లు 3.6, కారంచేడు 8.4, కందుకూరు 28.4, గుడ్లూరు 8.2, వలేటివారిపాలెం 16.2, పొన్నలూరు 18.6, కొండపి 33.2, జరుగుమల్లి 22.2, సింగరాయకొండ 26.2, ఉలవపాడు 13.4, లింగసముద్రం 19.2, కనిగిరి 3.2, పామూరు 14.8, వెలిగండ్ల 7.8, సీఎస్‌పురం 17.4, పీసీపల్లి 20.6, పొదిలి 1.4, మార్కాపురం 2.2, పెద్దారవీడు 2, గిద్దలూరు 15.8, రాచర్ల 8.4, కొమరోలు 19.8, బేస్తవారపేట 3.6, కంభం 2.8, అర్ధవీడులో 4.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటి వరకు 181.1 మిల్లీమీటర్లు నమోదైంది.

# ఆముదం సాగులో సస్యరక్షణే కీలకం



ఒంగోలు టూటౌన్:

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త జి.రమేష్

జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు.. చలిగాలుల వలన ఆముదం పంటను తెగుళ్ల ఆశించే అవకాశం ఉంది. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పంటకు వివిధ రకాల పురుగులు, తెగుళ్ల ఆశించి నష్టం చేకూరుస్తున్నాయి. ప్రారంభ దశలోనే వీటిని గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లైతే మంచి దిగుబడులు పొందవచ్చునని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త జి.రమేష్ సూచించారు.

### తెగుళ్లు:

వివిధ దశల్లో ఉన్న పంటకు బూజు తెగులు, కాయకుళ్లు తెగులు, ఆకుమచ్చ తెగుళ్లు ఎక్కువగా ఆశించి తీవ్రనష్టం కలుగజేస్తున్నాయి.

**బూజు తెగులు:**

ఈ తెగులు పూత దశలో బూజు వంటి నల్లని పదార్థాన్ని ఏర్పరచడం వల్ల పూ మొగ్గలు మాడిపోయి ఎండిపోతాయి. పుష్పాల మీద నల్లని లేదా బూడిద రంగు బూజు పొర ఏర్పడుతుంది. తర్వాత దశలో ఈ తెగులు అప్పుడే ఏర్పడుతున్న పిందెలకు, కాయలకు వ్యాపించి కాయకుళ్లను కలుగజేస్తుంది. తెగులు సోకిన కాయలు మెత్తబడి కుళ్లి రాలిపోతాయి. ఆముదం పంట కాయదశకు వచ్చే సమయంలో, చలి వాతావరణం, రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు వ్యాప్తికి అనుకూలం. ఈ తెగులు నివారణకు విత్తుకునే ముందే సరైన దూరంలో విత్తుకోవాలి. దగ్గర దగ్గరగా విత్తరాదు. పంటను ఆలస్యంగా వేసుకోరాదు.

**తెగులు సోకిన పూభాగాలను తగలబెట్టడం:**

వర్ష సూచన చెప్పిన వెంటనే ముందస్తుగా లీటరు నీటికి 1 గ్రాము కార్బండిజ లేదా 1 గ్రాము థయోఫినేట్‌మిథైల్ (టాప్సిన్‌యం) కలిపి మొక్క భాగాలు పూర్తిగా తడిసేలా పిచికారి చేయాలి. వర్షాలు వచ్చిన తరువాత ఒక రోజు వ్యవధిలో మరొకసారి పైన చెప్పిన మందులు మళ్లీ పిచికారి చేయాలి. తెగులు సోకిన పూభాగాలను, కాయలను కోసి పొలానికి దూరంగా తీసుకెళ్లి తగలబెట్టాలి. నేలలో తేమ ఉన్నప్పుడు ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలి.

**ఆకుమచ్చ తెగుళ్లు:**

ఈ తెగులు చల్లని వాతావరణంలో ఎక్కువగా ఆశిస్తాయి. తెగులు సోకిన మొక్కల ఆకుల మీద నలుపు లేదా గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. క్రమేపి మచ్చలన్నీ ఎండి రాలిపోతాయి. ఆకులు రాలిపోవడం వల్ల మొక్క ఎదుగుదల తగ్గి దిగుబడులు తగ్గుతాయి. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే లీటరు నీటికి బ్లైటాక్స్ 2.5 గ్రాములు లేదా డైథేన్ యం 45, 2 గ్రాములను కలిపి పిచికారి చేసుకోవాలి.

### పురుగులు

**దాసరి పురుగులు లేదా నామాల పురుగులు:**

పురుగులు ఈ నెలలో సోకి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయి. లద్దెపురుగులు తొలిదశలలో ఆకులను గోకి తర్వాత దశలో రంధ్రాలు ఏర్పరుస్తాయి. లద్దె పురుగుల నివారణకు మొదట దశలో ఎసిఫేట్ 1.5 గ్రాము లేదా థయోడికార్బ 1. 5 గ్రాములు లేదా నోవాల్యూరాన్ 1 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ పురుగులు పెద్దవిగా ఉన్నప్పుడు వాటిని ఏరి నాశనం చేయాలి. పొలంలో ఎకరాకు 10 పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలి.

**పొగాకు లద్దె పురుగులు:**

ఇవి తొలిదశలో ఆకుల కింద భాగంలో చేరి గుంపులు గుంపులుగా పత్రహరితాన్ని గోకి తింటాయి. తర్వాత దశలో ఆకులపై రంధ్రాలు వేసి జల్లెడాకులుగా మారుస్తాయి.

ఈ పురుగు నివారణకు సమగ్ర యాజమాన్యం చేపట్టాలి. ఎకరాకు 5 లింగార్షక బుట్టలు అమర్చాలి. తొలిదశలో లద్దెపురుగుల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. లద్దెపురుగులు పెద్దవిగా ఉంటే ఇండాక్సికార్బ (అవాంట్) 1 మిల్లీ లీటరు లేదా నోవాల్యూరాన్ 1 మిల్లీ లీటరు, రైనాక్సిఫైర్ 0.5 మిల్లీలీటర్లను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఎదిగిన లద్దెపురుగుల నివారణకు 5 కిలోల తవుడు, అరకిలో బెల్లం, 500 మిల్లీ లీటర్లు క్లోరిపైరిఫాస్ లేదా కార్బరిల్ తగినంత నీటిలో కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసిన సాయంకాలం పొలంలో చెట్ల కింద చల్లడం ద్వారా అదుపు చేయవచ్చు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- నంద్యాల ఓటమితో నిరాశ చెందొద్దు
- వైఎస్సార్ సీపీ నవరత్నాల సభలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే ఉడుముల

**మార్కాపురం :** వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసేంత వరకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ నవరత్నాల సభ మంగళవారం పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో ఉన్న వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు కేపీ కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వెన్నా హనుమారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఓటమితో కార్యకర్తలు నిరాశ చెందవద్దని సూచించారు. డబ్బు, ప్రలోభాలు, అధికార దర్పంతో ఓటర్లను ప్రభావితం చేసి టీడీపీ గెలిచిందన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ధిపొందిన వారిని పార్టీలో చేర్పించాల్సిన బాధ్యత కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లపై ఉందన్నారు. అక్టోబర్ 27 నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. పార్టీ కోసం అంకితభావంతో కృషి చేయాలన్నారు. కార్యకర్తలు తీవ్రంగా కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి అన్నారు. బూత్ కమిటీ సభ్యులు ఓటర్లతో ఎన్నికల రోజున ఓట్లు వేయించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఒక్కొక్క బూత్ సభ్యుడు 20 మందితో ఓటు వేయించాలన్నారు. నాయకులందరూ కార్యకర్తలతో కలిసి పని చేయాలన్నారు. 2019లో విజయం సాధించే వరకు నిద్రపోకూడదన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అమలవుతోందన్నారు. చంద్రబాబు హామీలన్నీ పక్కన పెట్టి అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. నంద్యాలలో అధికార దుర్వినియోగం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలు కష్టపడాలన్నారు. వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డికి ఆదరణ పెరుగుతుందని, నంద్యాల ఎన్నికలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది ప్రమీలారెడ్డి, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి జెడ్పీటీసీలు రంగారెడ్డి, బాషాపతిరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి, సాయి రాజేశ్వరరావు, ఎంపీపీలు మాలకొండయ్య, రామ నారాయణరెడ్డి, నరసింహారావు, రైతు విభాగం కో ఆర్డినేటర్ ఉడుముల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- వైద్య, పంచాయతీ సిబ్బందిపై మంత్రి ఆగ్రహం

సాక్షి ఎఫెక్ట్..

**ముండ్లమూరు :** గ్రామాల్లో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని రాష్ట్ర అటవీ, పర్యాటక శాఖా మంత్రి శిద్దా రాఘవరావు హెచ్చరించారు. గ్రామంలో విష జ్వరాలు ప్రబలాయంటూ 'సాక్షి'లో మంగళవారం కథనం ప్రచురితమవడంతో గ్రామంలో ఆయన పర్యటించారు. విష జ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. జ్వరాలు ప్రబలడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య లోపంతోనే జ్వరాలు వచ్చాయని మంత్రి దృష్టికి తెచ్చారు. డ్రైనేజి వసతి లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే ఎక్కడ మురుగు అక్కడే నిల్వ ఉండి దోమలు పెరిగాయన్నారు. దీంతో మంత్రి ఆరోగ్య సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మండల స్థాయి అధికారులు నిద్రపోతున్నారా అని నిలదీశారు. మరోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటింటికీ తిరిగి జ్వర బాధితులను పరామర్శించారు. గ్రామంలో పూర్తిగా జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు వైద్యశిబిరం నిర్వహించాలన్నారు. తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో రూ.40 లక్షలతో డ్రైనేజి పనులు చేపట్టేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు కేటాయించారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ సురేష్‌కుమార్, డీపీఓ ప్రసాద్, డీఎల్‌పీఓ భాస్కర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి రవి, ఎంపీపీ మందలపు వెంకటరావు, తహసీల్దార్ గంగాధరరావు, ఎంపీడీఓ వెంకటరెడ్డి ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శిద్దా రాఘవరావు

# పాత పెన్షన్‌ను పునరుద్ధరించండి

- రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ

**ఒంగోలు టౌన్ :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంగళరెడ్డి, సీహెచ్ ఆదినారాయణ మాట్లాడుతూ ఉద్యోగులచేత జీవిత కాలం పనిచేయించుకొని వారికి పెన్షన్ ఇవ్వకుండా ఇళ్లకు పంపించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 94 వేల మంది ఉపాధ్యాయులు, 70 వేల మంది ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలో ఉన్నారన్నారు. ఎన్నో పోరాటాలుచేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పీఎఫ్ వంటి సౌకర్యాలను ఒక్క వేటుతో రద్దు చేశారని ధ్వజమెత్తారు. సరళీకృత ఆర్థిక విధానాలు ఇదే మాదిరిగా కొనసాగుతూ ఉంటే పీఎఫ్, ఆర్‌డీఏ చట్టంలో మార్పులు తీసుకువచ్చి 2004కు ముందు కూడా నియామకాలు పొందినవారు పెన్షన్ పొందుతారన్న నమ్మకం ఉండదన్నారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగికి ఎలాంటి భద్రత లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఉద్యమించామన్నారు. కొన్నేళ్ల ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉత్తర్వులు విడుదల చేసిందని, అయితే ఇది ఉపశమనం మాత్రమేనని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కె.ఎర్రయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులు దురదృష్టవశాత్తు మరణిస్తే వారిపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయన్నారు. ధర్నాలో రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు పి.హజరత్తయ్య, కడియాల ప్రసాద్, వి.ప్రభాకరరావు, సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ జె.మోజస్, జిల్లా కార్యదర్శి నర్రా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 20 మందికి ఉద్యోగాలు

**ఒంగోలు :** స్థానిక త్రోవగుంటలోని శివసాయి ఐటీఐలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఓర్టెల్ కమ్యూనికేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్, మెకానికల్ ట్రేడుల్లో ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్‌మేళాకు 68 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడాదికి రూ.1.25 లక్షల వేతనం అందుతుందని కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కారుమూడి శ్రీనివాసరావు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు బెల్లంసుబ్బారావు, బిస్మికుమార్‌దాస్, సాహు, ఐటీఐ కన్వీనర్ రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

**ఒంగోలు సెంట్రల్:** చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజా వెంకట్రాది అన్నారు. నగరంలోని జిల్లా కారాగారాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఖైదీలకు అందుతున్న భోజన వసతి, వసతి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. అర్హులైన ఖైదీలకు న్యాయవాదిని నియమిస్తామన్నారు. అనంతరం జైలు అదాలత్‌లో ఎక్సైజ్ మేజిస్ట్రేట్ ఎం సుధ పాల్గొని ఒక కేసును పరిష్కరించారు. జిల్లా కారాగార జైలర్ పీఎస్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డు గ్రామాధికారులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి

**ఒంగోలు టౌన్:** రిటైర్డు గ్రామాధికారులకు నెలకు రూ.6వేల చొప్పున పెన్షన్ చెల్లించాలని రిటైర్డు గ్రామాధికారులు, పార్ట్‌టైం ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటస్వామి, బి.రామారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తాము అందించిన సేవలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పెన్షన్ పెంచాలన్నారు. రిటైర్డు గ్రామాధికారులకు రూ.2వేల చొప్పున పెన్షన్ ఇవ్వడం, ఒకవేళ భర్త చనిపోతే భార్యకు పెన్షన్ వర్తింపచేసేందుకు కృషి చేసిన సంఘ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేధింపుల కేసు నమోదు

**కొత్తపట్నం :** స్థానిక పోలీస్‌స్టేషల్‌లో వేధింపుల కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే సంతనూతలపాడు మండలం గురవారెడ్డి గ్రామానికి చెందిన బల్లి అనితకు 9 ఏళ్ల క్రితం అల్లూరు గ్రామం సిరిహరిపురం కాలనీకి చెందిన బల్లి భాస్కర్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా భాస్కర్ భార్యను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో మరిది బల్లి ఏసుబాబు ఆమెను ఇంటి నుంచి బయటకు నెట్టేశాడు. దీంతో కొత్తపట్నం పోలీస్‌స్టేషన్‌లో భర్త, మరిదిపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తపట్నం :** యువకుడు అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లో వెళితే ఆలూరు గ్రామానికి చెందిన పల్లబోలు సుబ్బారెడ్డి ఈ నెల 23న పనిచేసేందుకు ఒంగోలుకు వెళ్లాడు. అయితే సాయంత్రానికి కూడా ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో విచారించారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల్లో విచారించారు. ఎక్కడా కనిపించకపోవడంతో తండ్రి హనుమారెడ్డి స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**ఒంగోలు కల్చరల్:**

వ్యావహారిక భాషా యోధుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా మంగళవారం పలు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శుభప్రద కమ్యూనిటీ హాలులో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి స్మృత్యంజలులు ఘటించారు. బ్రాహ్మణ సేవాసమితి ప్రధాన కార్యదర్శి ధేనువకొండ వెంకట సుబ్బయ్య, సహ కార్యదర్శి మహంకాళి వెంకట శేషయ్య, కోశాధికారి మునిపల్లె వెంకట సుబ్రహ్మణ్య శర్మ, అగస్త్యరాజు శివ,శనగవరపు శివకుమార్, తొండపి మల్లినాథుడు, కస్తూరి రామకృష్ణారావు, కౌశిక్, వంకాయలపాటి సత్యం, కె సుబ్బారావు,మద్దులూరి హరి పాల్గొన్నారు. ఎర్రన సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంవద్దగల మహాకవి ఎర్రన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరిషత్ అధ్యక్షులు మైనంపాటి సాయి కుమార్, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కోయి కోటేశ్వరరావు, సుద్దపల్లి చిట్టిబాబు, ఆవుల వెంకట రమణ, భూపతి రాజారావు, కె ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు. జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో నారాయణ పబ్లిక్ స్కూలులో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. మద్దిరాల శ్రీనివాసులు, కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్‌లను గిడుగు పురస్కారాలతో సత్కరించారు. సమాఖ్య అధ్యక్షులు నూనె అంకమ్మరావు,ప్రధాన కార్యదర్శి కుర్రా ప్రసాద్, టి అరుణ, కె బాలకోటయ్య, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, నారాయణ స్కూలు కరస్పాండెంట్ కొల్లా సౌజన్య తదితరులు పర్యవేక్షించారు. వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతులు అందచేశారు.


ఓక్‌బ్రిడ్జి స్కూలులో తెలుగుభాషా దినోత్సవం..

**ఒంగోలు :** స్థానిక ఓక్‌బ్రిడ్జి స్కూలులో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శివప్రసాద్ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులుకు చిన్నారులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని కూడా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు అప్పారావు, తెలుగు ఉపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు. స్థానిక కోటవీధిలోని కేరళమోడల్ స్కూలులో కూడా తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. స్కూలు కరస్పాండెంట్ శిబి మైఖేల్ తెలుగుభాషా అమృత భాష అంటూ కొనియాడారు. స్థానిక ఆర్కిడ్స్ టెక్నో స్కూలులో కరస్పాండెంట్ జి.అజయకుమార్ తెలుగుభాష ప్రాముఖ్యాన్ని వివరించారు. సాయిబాబా సెంట్రల్ స్కూలులో పద్య, గద్య రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా కాలేజీలో గిడుగు రామమూర్తి పంతులు, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ ధనుంజయరావు, అధ్యాపకులు సుధారాణి పాల్గొన్నారు.

# ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఒంగోలు :** భారత్ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పేస్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ సూచించారు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పేస్ పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో వాలీబాల్, క్రికెట్, బాలికల విభాగంలో చెస్, క్యారమ్స్, ఖోఖో, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహించారు. అనంతరం అధ్యాపకులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పేస్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ మలగ అనీల్ కుమార్ మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసమోహన్ మాట్లాడుతూ ఆటల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా మానసిక ఒత్తిడి దూరమవుతుందన్నారు. కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ మధుసూధన్‌రావు, వి.మోహన్‌రెడ్డి, పి.వెంకటలక్ష్మిలు పాల్గొని పోటీలను పర్యవేక్షించారు. విజేతలకు బహుమతులు అందించారు.


విజేతలకు కప్‌ను అందిస్తున్న కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

## భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

**కొప్పోలు(ఒంగోలు రూరల్):** ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించి భూసార కార్డులు పొందాలని మండల వ్యవసాయాధికారి పోతినేని వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని కొప్పోలులో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ భూసార పరీక్షలు నిర్వహించడం వల్ల భూముల్లో లోపించిన సూక్ష్మ పోషకాలను గుర్తించవచ్చన్నారు. వాటి ఆధారంగా సూక్ష్మ పోషకాలైన, జింక్, బోరాన్, జిప్సం వంటి పోషకాలను సకాలంలో అందిస్తే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. అధికారుల సూచనల మేరకే ఎరువులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ రామకృష్ణారెడ్డి, ఆదిమూర్తి, సీసీ జగదీష్, ప్రసన్న, పద్మిని, జనిత్, రైతులు పాల్గొన్నారు.


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి పి.వేణుగోపాల్

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పునశ్చరణ తరగతులు

**కరవది(ఒంగోలు రూరల్) :** మండలంలోని కరవది సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐఎల్‌ఏ ట్రైనింగ్ పునశ్చరణ తరగతులు నిర్వహించారు. కరవది సెక్టార్ సూపర్‌వైజర్ జి.రమ ఆధ్వర్యంలో అనుబంధ పౌష్టికాహారం – ఆహారంలో వైవిధ్యత అనే అంశాలపై ఆమె కార్యకర్తలకు తరగతులు నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ చిన్నారులు అన్ని రకాల ఆహార పదార్థాలు తింటున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలన్నారు. విభిన్న రకాల ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి, ఎదిగే చిన్నారులకు ఎటువంటి ఆహార పదార్థాలు అవసరమనే అంశాల గురించి వివరించారు.



సమావేశంలో కార్యకర్తలకు సూచనలిస్తున్న సూపర్‌వైజర్ జి.రమ

## సంఖ్యాబలం పెంచుకోవాలి

*– కార్మిక పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి.నాయుడు*

**ఒంగోలు :** రీజియన్ పరిధిలోని 8 డిపోల్లో కార్మికుల సంఖ్యాబలం పెంచుకోవాలని కార్మిక పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వరహాలనాయుడు సూచించారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్మిక పరిషత్ రీజనల్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కార్మిక పరిషత్‌ను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా కార్మికులకు అండగా ఉంటూ సమస్యలపై స్పంది స్తూ ఉండాలని రీజనల్ నాయకులకు సూచించారు. వచ్చే ఏడాది ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందంపాల్గొన్నారు.

## నాగమణికి కామాటి ఉద్యోగ నియామకం

*– హత్యకు గురైన దళిత విద్యార్థి కుటుంబానికి చేయూత*

**ఒంగోలు సబర్బన్ :** పొన్నలూరు మండలం మంగపతివారిపాలెం గ్రామానికి చెందిన సాధుకేశవ్ కుమార్ తల్లి నాగమణికి సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మీ సుధ కామాటిగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందించారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో 10వ తరగతి చదువుతున్న కేశవ్ కుమార్‌ను పొన్నలూరుకు చెందిన అల్లాభక్షుతో పాటు మరో ఇరువురు కలిసి ప్రేమ వ్యవహారంలో హత్య చేశారు. పొన్నలూరులో 2014లో హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. కందుకూరు డీఎస్పీ విచారణ అనంతరం హత్యగా నిర్ధారణ చేశారు. అప్పట్లో హత్యకుగురైన కేశవ్ కుమార్ తల్లికి రిలీఫ్ కింద ప్రభుత్వం 'రూ.2,81,250 అందించింది. కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, కొండమూరి ప్రకాష్, ధారా అంజయ్య, మిడసల ఆదినారాయణలు ఉన్నారు.

## చేపలమార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఒంగోలు అర్బన్ :** స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ వెనుక వైపు రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన చేపల మార్కెట్‌ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు మంగళవారం పరిశీలించారు. చేపల వ్యాపారులు కేటాయించిన మార్కెట్‌లో వ్యాపారాలు కొనసాగించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటకృష్ణకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ డి. సుందరరామిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.


చేపల మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

సాక్షి
ప్రకాశం | బుధవారం |
ఆగస్టు | 30 | 2017
Portal Updates:
www.sakshieducation.com
Pilot/ Observer/ ATC Notification Details at Indian Navy
Post Basic B SC. (Nursing) 2YD Course at Dr. NTR UHS
Download HAL Technician Trainee Written Test Admit Card
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**
**ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

**1.** స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

**2.** భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**3.** జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

**4.** భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

**5.** భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

**6.** భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

**7.** భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

**8.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

**9.** భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

**10.** దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

**11.** రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

**12.** మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

**13.** రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

**14.** జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

**15.** కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

**16.** జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

**17.** కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

**18.** కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

**19.** కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

**20.** లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

**21.** కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

**22.** 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

**23.** కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

**24.** కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

**25.** రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

**26.** 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

**27.** "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

**28.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

**29.** కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

**30.** భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

**31.** భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

**32.** రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

**33.** కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

**34.** ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం - ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం - ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం - ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం - ఆర్టికల్ 15

**35.** భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

**36.** 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

**37.** ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

**38.** అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

**39.** "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

**40.** మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

**41.** కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

**42.** పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

**43.** పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

**44.** ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

**45.** తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

**46.** 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

**47.** 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

**48.** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

**49.** స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

**50.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 2 | 7) 3 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 3 | 14) 4 | 15) 1 |
| 16) 4 | 17) 1 | 18) 2 | 19) 2 | 20) 3 |
| 21) 3 | 22) 3 | 23) 2 | 24) 3 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 2 | 29) 3 | 30) 1 |
| 31) 2 | 32) 3 | 33) 3 | 34) 2 | 35) 2 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 4 | 42) 2 | 43) 4 | 44) 2 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 2 | 49) 4 | 50) 3 |

# Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
*Subject Expert, Hyderabad.*

## GENERAL AWARENESS

**1.** Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

**2.** Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

**3.** Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

**4.** Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

**5.** Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

**6.** Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

**7.** Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

**8.** The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

**9.** Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

**10.** Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

**11.** S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

**12.** The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

**13.** The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

**14.** Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

**15.** Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

**16.** Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico






**17.** Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

**18.** Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

**19.** The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

**20.** Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

**21.** Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

**22.** Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

**23.** Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

**24.** Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

**25.** Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

**26.** Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

**27.** Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

**28.** Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

**29.** Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

**30.** According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

**31.** Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

**32.** In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

**33.** Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

**34.** Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

**35.** "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

**36.** Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

**37.** Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

**38.** Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

**39.** Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

**40.** Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

### KEY

| | | | |
|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 3 |
| 5) 4 | 6) 3 | 7) 2 | 8) 4 |
| 9) 3 | 10) 1 | 11) 2 | 12) 2 |
| 13) 3 | 14) 4 | 15) 3 | 16) 4 |
| 17) 1 | 18) 4 | 19) 3 | 20) 2 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 4 |
| 25) 2 | 26) 3 | 27) 2 | 28) 4 |
| 29) 3 | 30) 3 | 31) 4 | 32) 2 |
| 33) 3 | 34) 4 | 35) 3 | 36) 3 |
| 37) 2 | 38) 4 | 39) 1 | 40) 4 |

## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి




## గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| car | h | o | m | e | a | b |
| lip | m | y | p | p | r | q |
| worm | r | o | i | a | s | y |
| yoyo | o | y | l | n | s | u |
| home | w | o | t | d | u | i |
| panda | c | a | r | a | e | f |

## దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



## నాన్నా చెప్పవా?

# పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

## మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





## కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.





## రంగులు వేయండి





## కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



# చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యం ఇవ్వాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్**

**ఒంగోలు:** చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యం ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ క్రీడాకారులకు సూచించారు. స్థానిక డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత అంతర్జాతీయ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. క్రీడాజ్యోతిని వెలిగించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పిల్లవానిలో క్రీడా వికాసం ఉండాలన్నారు. ప్రభుత్వం కూడా 280 పాఠశాలల క్రీడా మైదానాలు కోట్లాది రూపాయలు వెచ్చించి సిద్ధం చేస్తుందని, వాటిని వినియోగించుకునేలా చూడడం వ్యాయామ ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ కుర్రాభాస్కరరావు మాట్లాడుతూ ఏటా ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి ఆర్ కె.యతిరాజ్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, హాకీ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులతోపాటు క్రీడోత్సవాన్ని తెలియజేసేలా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. పోటీల అనంతరం సాయంత్రం వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.శీనయ్య, సీహెచ్.రామకృష్ణారావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.రామాంజనేయులు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు సోమినేని సురేష్, లెమ్యూల్‌రాజు, కాశీవిశ్వనాథరెడ్డి, ధనుంజయరావు, కె.బాపూజీ, సుధాకర్, బొడ్డు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న డీఈఓ విజయభాస్కర్, వేదికపై డీఎస్‌డీవో యతిరాజ్



కబడ్డీ మ్యాచ్‌లో తలపడుతున్న పేర్నమిట్ట, ఇంకొల్లు బాలికల జట్లు

### పోటీల విజేతల వివరాలు ఇవీ..

**కబడ్డీ బాలురు:** ఉప్పుగుండూరు (ప్రథమ), చినగంజాం( ద్వితీయ)

**కబడ్డీ బాలికలు:** ఇంకొల్లు (ప్రథమ), పర్చూరు( ద్వితీయ)

**వాలీబాల్ బాలురు:** ఒంగోలు (ప్రథమ), కందుకూరు (ద్వితీయ)

**వాలీబాల్ బాలికలు:** ఒంగోలు(ప్రథమ), చీరాల(ద్వితీయ)

**హాకీ బాలురు:** చీరాల (ప్రథమ), గోనుగుంట (ద్వితీయ)

**హాకీ బాలికలు:** గోనుగుంట (ప్రథమ), చీరాల (ద్వితీయ)

### సన్మానాలు అందుకున్న జాతీయ స్థాయి క్రీడాకారులు:

జాతీయ స్థాయి క్రీడాకారుడు, ఇటీవలే రిటైరైన పీఈటీ కుర్రాభాస్కరరరావు, ఎం.ప్రసాద్(చెస్-ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్), కె.రత్నకుమారి (కబడ్డీ-అండర్ 14 ఖేలో ఇండియా సిల్వర్ మెడల్), ఎస్‌కె అన్వర్ (కబడ్డీ-అండర్ 17 కబడ్డీ ఖేలో ఇండియా సిల్వర్ మెడల్), కె.బిందురాజ్ (ఖోఖో-ఖేలో ఇండియా సబ్ జూనియర్ సిల్వర్ మెడల్), ఎం.ఫణికుమార్( ఖోఖో- ఖేలో ఇండియా సబ్ జూనియర్ సిల్వర్ మెడల్), జె.ఫణిదీప్(ఖోఖో- ఖేలోఇండియా గోల్డ్‌మెడల్), షేక్ అహ్మద్(ఖోఖో- ఖేలో ఇండియా అండర్ 14 గోల్డ్‌మెడల్), పి.గణేష్( వాలీబాల్ - ఖేలో ఇండియా సిల్వర్ మెడల్), ఎం.హారిక (వాలీబాల్-ఖేలో ఇండియా అండర్ 14 సిల్వర్‌మెడల్)లను జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సత్కరించారు. వీరితోపాటు ఇటీవలే ప్రకాశం జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా ఎంపికైన రామాంజనేయులు, సైకిల్‌పోలో రాష్ట్ర నాయకుడు సిహెచ్.రామకృష్ణారావు, వాలీబాల్ ఫిజికల్ డైరెక్టర్ ధనుంజయరావులను సన్మానించారు.



బాలుర హాకీలో ప్రథమస్థానం పొందిన చీరాల జట్టు



బాలికల హాకీలో ప్రథమస్థానం పొందిన గోనుగుంట జట్టు



ప్రథమ స్థానం పొందిన వాలీబాల్ బాలుర జట్టు



ప్రథమస్థానం పొందిన వాలీబాల్ బాలికల జట్టు

# వీఆర్‌ఓల సర్వీస్‌కు మోక్షం

- జిల్లాలో 118 మంది వీఆర్‌ఓల సర్వీస్ రెగ్యులరైజేషన్
- 41 మంది ప్రమోటీస్, మరో 77 మంది డైరెక్ట్ రిక్రూట్

**ఒంగోలు టౌన్:** జిల్లాలో కొన్నేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారుల సర్వీస్ రెగ్యులరైజేషన్‌కు ఎట్టకేలకు మోక్షం కలిగింది. తమ సర్వీసు రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ప్రమోటీస్, డైరెక్ట్ రిక్రూట్ అయిన గ్రామ రెవెన్యూ అధికారులు కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. సర్వీస్ రెగ్యులరైజేషన్ అయితే అనేక రకాల బెనిఫిట్స్ పొందేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో తమ సర్వీస్ రెగ్యులరైజేషన్ కోసం గతంలో పనిచేసిన కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ వారిది అరణ్య రోదనగానే మారింది. అయితే అనూహ్య రీతిలో సర్వీస్ రెగ్యులరైజేషన్ కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. 31 మంది ప్రమోటీస్, 77 మంది డైరెక్ట్ రిక్రూట్ అయిన గ్రామ రెవెన్యూ అధికారుల సర్వీస్ రెగ్యులరైజేషన్‌ను కలెక్టర్ వి.వినయ్‌చంద్ మంగళవారం ఆమోదించారు.

### ఒకరిది ఏడేళ్లు, మరొకరిది మూడేళ్లు

గ్రామ రెవెన్యూ అధికారులుగా సర్వీస్ రెగ్యులరైజేషన్ కోసం జిల్లాలోని రెండు కేటగిరీలకు చెందినవారు కొన్నేళ్లుగా పోరాడుతున్నారు. వీఆర్‌ఓలుగా పనిచేస్తున్న 41 మంది గ్రామ రెవెన్యూ అధికారులుగా 2008 సంవత్సరంలో ప్రమోటీస్ (పదోన్నతులు) పొందారు. అనంతరం రెండేళ్లకు వారి సర్వీస్ రెగ్యులరైజేషన్ కావాల్సి ఉంటుంది. అంటే 2010 నాటికి వారు ప్రొబిషన్ పీరియడ్ పూర్తి చేసుకొని రెగ్యులరైజేషన్ కావాల్సి ఉంది. గ్రామ రెవెన్యూ సహాయకుల నుంచి ప్రమోటీస్ కింద గ్రామ రెవెన్యూ అధికారులుగా నియమితులైన ఆ 41 మంది రెండేళ్ల ప్రొబిషన్ పీరియడ్ ముగిసిన తరువాత రెగ్యులరైజేషన్ చేయాలంటూ కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. చివరకు ఏడేళ్ల తరువాత ఎట్టకేలకు ప్రమోటీస్ గ్రామ రెవెన్యూ అధికారుల సర్వీస్ రెగ్యులరైజేషన్ అయింది. ఇదిలా ఉంటే 2012 తరువాత జిల్లాలో 77 మంది డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రామ రెవెన్యూ అధికారులుగా నియమితులయ్యారు. వారు కూడా రెండేళ్ల ప్రొబిషన్ పిరియడ్ ముగించుకొని 2014 నాటికి సర్వీస్ రెగ్యులరైజేషన్ కావలసి ఉంది. మూడేళ్లవుతున్నా వారి సర్వీస్ రెగ్యులరైజేషన్ కాకపోవడంతో ప్రమోటీస్‌తో కలిసి వారు కూడా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ గ్రామ రెవెన్యూ అధికారులకు కూడా సర్వీస్ రెగ్యులరైజేషన్ ఎండమావిగానే మారింది.

### ఒక్క రెవెన్యూ గ్రీవెన్స్‌తో రెండు కేటగిరీలకు ప్రయోజనం

జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు శాఖాపరమైన అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో ముఖ్యంగా సర్వీస్ మేటర్స్ కూడా ఉన్నాయి. సర్వీస్ మేటర్స్ సకాలంలో పరిష్కారం కాకపోవడంతో వారి సర్వీస్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. సర్వీస్ మేటర్స్‌ను పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ శాఖలోని పలు విభాగాలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఎలాంటి కదలిక రాలేదు. ఈ నేపథ్యంలో డీఆర్వో సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న రెగ్యులరైజేషన్ ఫైళ్లను తెప్పించుకుని 118 మంది గ్రామ రెవెన్యూ అధికారుల సర్వీస్ రెగ్యులరైజేషన్ ఫైల్‌ను కలెక్టర్ వినయ్‌చంద్‌కు పంపగా, వెంటనే ఆయన ఆమోదముద్ర వేశారు.

### వీఆర్‌ఓ అసోసియేషన్ హర్షం

జిల్లాలో అనేక సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారుల సర్వీస్ రెగ్యులరైజేషన్‌కు యంత్రాంగం ఆమోదం తెలపడంపై ఏపీవీఆర్‌ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.రాము, ప్రధాన కార్యదర్శి వైపీ రంగయ్య, అసోసియేట్ ప్రసిడెంట్ వాడా మనోహర్‌రెడ్డి, కోశాధికారి కె.జానయ్య హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ పరిపాలనాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేక్స్ అండ్ కుకీస్ తయారీలో శిక్షణ


- సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు
- రిజిస్ట్రేషన్‌కు నేటితో గడువు పూర్తి



**ఒంగోలు :** సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుపై ఉన్న శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ టూరిజం ఆవరణలో కేక్స్ అండ్ కుకీస్ తయారీలో మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణ మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. దీనిని వినియోగించదలచినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఇందుకుగానూ ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ప్రతి రోజూ 7 వెరైటీల చొప్పున మూడు రోజుల్లో 21 వెరైటీల గురించి శిక్షణ ఉంటుంది. పూర్తి వివరాలకు 96663 72301 నంబర్‌ను సంప్రదించాలి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందిస్తారు.

సాక్షి మైత్రి మహిళ

# my సెల్ఫీ గణేశ..!



వినాయక చవితి అనంతరం మండపాల్లో కొలువుదీరిన వినాయకునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. చాలా ప్రదేశాల్లో విగ్రహాలు ఇప్పటికే నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పలు చోట్ల ఔత్సాహికులు తాము కొలిచిన విగ్రహాలతో ఫొటోలు దిగి 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశ' కు పంపిస్తున్నారు.

– సాక్షి, ఒంగోలు

వాట్సాప్ నంబర్ : 9010203645



జాహ్నవి, గీతిక, క్రాంతి, ఒంగోలు



కె.హరిప్రసాద్, ఇందిరాకాలనీ, కనిగిరి



అజయ్‌కుమార్, యు.ఎస్.ఏ



పి. పవన్ రెడ్డి, పేర్నమిట్ట



వై.కుశల్, ఒంగోలు



బి.హర్షిత్‌రెడ్డి, వీఐపీ రోడ్, ఒంగోలు



బి.స్రవంతి, శ్రీసిరి
జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం



సహస్ర, ఒంగోలు



రాహుల్, ధనుష్‌రాజేష్, అమ్మనబ్రోలు



డి.బాబు, కేశవస్వామి పేట, ఒంగోలు



పసుపు గణపతితో
రమ్య, సౌమ్య, చీరాల

# 'స్పాట్'కు నో క్యాష్!




- అయిదు నెలలు దాటినా అధ్యాపకులకు అందని మూల్యాంకనం రుసుం
- యూనివర్సిటీ వ్యవహారంపై ఆగ్రహం
- ఆందోళనకు సిద్ధమవుతున్న గురువులు

ఒంగోలు:

అధ్యాపకులకు స్పాట్‌వాల్యుయేషన్ (మూల్యాంకనం) నిధులు ఐదు నెలలు నుంచి అందించకపోవడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ చర్యలను నిరసిస్తూ ఆందోళనకు సిద్ధం కానున్నారు. ఈ తతంగంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిపాలనా విధానం లోపాలు బహిర్గతమయ్యాయి.

## లక్షల్లో బకాయిలు

విద్యార్థి జీవితంలో పరీక్షలే కీలకం. ఇందులో మూల్యాంకనానిది మొదటి పాత్ర. అయితే పేపర్లను దిద్దే అధ్యాపకుల కష్టాన్ని కూడా గుర్తించలేని దుస్థితి నెలకొంది. 2016–17 డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షల మూల్యాంకనం మార్చిలో జరిగింది. మూడో సంవత్సరానికి సంబంధించి 41992 జవాబు పత్రాలు, రెండో సెమిస్టర్‌కు సంబంధించి 35889 జవాబు పత్రాలు, నాలుగో సెమిస్టర్‌కు సంబంధించి 23971 జవాబు పత్రాలను అధ్యాపకులు మూల్యాంకనం చేశారు. దీనికి గాను వారికి రూ. 32,95,208 చెల్లించాల్సి ఉంది. అలాగే క్యాంపు నిర్వహణ ఖర్చులు రూ. 3,56,784, కంటింజెన్సీ రూ. 39890 వెరసి మొత్తంగా రూ. 36,91,882 యూనివర్శిటీ నుంచి విడుదల చేయాల్సి ఉంది.


కానీ తొలి విడత రూ. 20, 38,400, రెండో విడత రూ. 8.27లక్షలు విడుదల చేశారు. అంటే ఇంకా విడుదల కావాల్సిన మొత్తం రూ. 8,26,482గా ఉంది. ఇది కాకుండా సెప్టెంబర్/అక్టోబరు 2016లో జరిగిన మూల్యాంకనానికి సంబంధించి నోడల్ కాలేజీ( సెంటర్)కి మూల్యాంకన నిధులు రూ. 2,32,188 కూడా యూనివర్సిటీ బకాయిల కింద ఉన్నాయి. అంటే మొత్తం రూ. 10,58,670 విడదల కావాల్సి ఉంది.

## పాత ధరలే నిర్ణయిస్తారా?

ఇటీవల యూనివర్సిటీలోని అన్ని విభాగాల్లో మార్పులు జరిగాయి. దీంతో అధికారులు ఒక స్థానం నుంచి మరో స్థానానికి బదిలీ అయ్యారు. ఉదయ్‌కుమార్ కోఆర్డినేటర్‌గా ఉండగా నిధులు తక్షణమే విడుదలయ్యేవి. కానీ ప్రస్తుతం ఆయన స్థానంలో రోశయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వసూనే ప్రస్తుతం పెరిగిన రేట్లు ప్రకారం కాకుండా పాత విధానం ప్రకారం నిధులు విడుదల చేశారు. అంటే స్క్రిప్టుకు రూ.13, నాన్ లోకల్ వారికి డీఏ రూ. 225, లోకల్ వారికి కన్వీయన్స్ రూ. 90 చొప్పున పేర్కొన్నారు. కానీ వాస్తవానికి 2015 నుంచి పెంచిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దాని ప్రకారం స్క్రిప్టుకు రూ.15, నాన్ లోకల్ డీఏ రూ.300, లోకల్ కన్వీనియన్స్ రూ.110 చొప్పున నిర్ణయించారు. అయితే మూల్యాంకనంలో పాల్గొనే చీఫ్ ఎగ్జామినర్లు, బాయిస్, క్లర్కులు, క్యాంప్ ఆఫీసర్, స్క్రూటినైజర్లు ఇలా అందరికీ రేట్లు మారతాయి. ఇది కేవలం ఒంగోలు పరిస్థితి అనుకుంటే పొరపాటే. చీరాల మూల్యాంకన కేంద్రానికి రూ. 8 లక్షలు, గుంటూరు మూల్యాంకన కేంద్రానికి రూ. 5లక్షలు, నరసరావుపేట మూల్యాంకన కేంద్రానికి రూ. 6.50 లక్షలు విడుదల కావాలని ప్రాథమికంగా తెలిసింది.

## నిధులు ఏమయ్యాయి?

అసలు మూల్యాంకనం నిధులు ఎందుకు విడుదల కావడంలేదో అర్థంకాని అధ్యాపకులు యూనివర్శిటీ కోఆర్డినేటర్‌ను సంప్రదించారు. ఆయన తాము ఇవ్వాల్సిన మొత్తం నిధులు విడుదలచేశామని పేర్కొనడంతో నిధులకు సంబంధించి గందరగోళం జరిగిందనే ఆవేదన ప్రైవేటు కాలేజీల్లో విద్యనభ్యసించే అధ్యాపకుల్లో మొదలైంది. దీంతో నోడల్ కాలేజీ , పేపర్లు వాల్యుయేషన్ సెంటర్ అయిన డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలోనే ఏదో గందరగోళం జరిగిందనే అనుమానం వారిలో మొదలైంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌ను సంప్రదించడమా లేక ఆందోళన బాట పట్టడమా అనే దానిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకునే దిశగా ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచిస్తున్నారు.





### నిధుల విడుదల జాప్యంతోనే సమస్య

యూనివర్సిటీ నుంచి నిధుల విడుదల్లో జాప్యం కారణంగానే సమస్య నెలకొంది. దీనిపై ఇప్పటికే మా కాలేజీ స్టాఫ్ రెండుసార్లు యూనివర్సిటీకి వెళ్లి పూర్తిస్థాయిలో వివరించారు. అయినప్పటికీ యూనివర్సిటీ అకౌంట్స్ విభాగం నుంచి మాత్రం నిధులు విడుదలకావడంలేదు. ఇవి విడుదలైతే తక్షణమే అందిస్తాం.

– డాక్టర్ డి.ఆంజనేయులు,
డీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ

# అందానికో హగ్!



జలపాతంలా వెళుతున్న లీకేజీ వాటర్



నీటిలో స్నానం చేస్తున్న యువకుడు

కంభం చెరువులో చేరిన కొద్దిపాటి నీటిలో దిగి కేరింతలు కొడుతున్న సందర్శకులు



- ప్రకృతి ఒడిలో కంభం చెరువు
- సెలవు రోజుల్లో చెరువు తీరానికి తరలి వస్తున్న ప్రజలు
- ముందుకు కదలని పర్యాటక కేంద్రం ప్రతిపాదన

రవి బైక్‌పై షికారుకు బయలు దేరాడు. మధ్యలో ఫోన్ వచ్చింది. ఆన్ చేసి చూస్తే ప్రకాష్. 'హాయ్ ఎలా ఉన్నావ్' అని అడిగాడు. 'ఏముందీ.. బైక్ మీద ఉన్నా' చెప్పాడు రవి. 'అయితే కంభం చెరువు కట్టమీదకు వెళదామా' అని అడగ్గానే ఇటు నుంచి 'ఎస్' అనే సమాధానం వెళ్లింది. ఇద్దరూ కలిసి కంభం చెరువు కట్టపై ఎక్కగానే తన్మయత్వం పొందారు. 'వావ్ వాట్ ఏ బ్యూటీ స్పాట్' అని ఒకరికొకరు హగ్ ఇచ్చుకున్నారు. వీళ్లే కాదు.. ఎవరు అక్కడకు వెళ్లినా ప్రకృతి పంచే అందాలకు ఫిదా అవ్వాల్సిందే. ఈ చెరవు ఇప్పటిదా? దాదాపు 500 ఏళ్ల క్రితం శ్రీకృష్ణ దేవరాయల సతీమణి వరద రాజమ్మ ముందు చూపుతో నిర్మించారు. అందుకే ఇప్పటి దాకా ఈ ప్రాంతంలో సాగు,తాగు నీరు అందించడమే కాదు.. ప్రకృతి రమణీయతకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారింది. రెండు కొండల నడుమ ఆనకట్ట నిర్మించారు. అలాగే ఈ చెరువులోపల ఉండే కొండలు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. సాయం వేళలో సూర్యుడు నీటిని ముద్దాడుతుంటే నీటి బొట్లు సిగ్గు పడుతూ అక్కడున్నవారిని త్వరగా వెళ్లిపొండీ అంటూ చిర్రెత్తుకోవడం పర్యాటకులకు మహదానందాన్ని పంచుతూ ఉంటుంది. ఎంతసేపైనా అక్కడే కూర్చోవాలని మనసు ఉబలాటపడుతుంది. అదివారమో.. లేదా సెలవు దినమో వచ్చిందంటే వందలాది మంది సందర్శకులు తరలిరవచ్చి భోజనాలు చేసి వెళుతుంటారు. వారం క్రితం కురిసిన భారీ వర్షానికి చెరువులో కొద్దిపాటి నీళ్లు చేరాయి. చెరువు లీకేజీ ద్వారా వెళ్లే నీరు జలపాతాన్ని తలపిస్తుంటే అందులో కుర్రకారు స్నానం చేస్తూ ఖుషీ అవుతున్నారు. కానీ చెరువును పర్యాటక కేంద్రంగా మార్చడానికి మాత్రం పాలకులకు ఇంకా తీరిక దొరకలేదు.



కంభం చెరువు వ్యూ



చెరువు కట్టకు మరో వైపు ఇలా..